జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | గురువారం 23 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక : 291 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## ఆన్‌లైన్ గేమింగ్ రూల్స్ మే 1 నుంచే అమల్లోకి

- ఐటీ శాఖ పరిధిలో డిజిటల్ రూపంలో కార్యకలాపాలు
- ఆన్‌లైన్ గేమ్‌ల నియంత్రణ, గుర్తింపు దీని బాధ్యతే
- వినోద గేమ్‌ల రిజిస్ట్రేషన్ ఆప్షనల్ మాత్రమే
- ఈ-స్పోర్ట్స్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి
- నోటిఫికేషన్ విడుదల చేసిన కేంద్ర ఐటీశాఖ


## వ్యాధులు నియంత్రణకు
# ప్రత్యేక డ్రైవ్

- నెలలోగా వైద్య కళాశాలలు ప్రారంభించాలి
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- సంజీవని ప్రాజెక్టు, పాపులేషన్ మేనేజ్‌మెంట్ సీఎం చంద్రబాబు సమీక్ష
- నెలలోగా పీపీపీ వైద్య కళాశాలలు పట్టాలెక్కాలని సంతానోత్పత్తి రేటు 2.1 చేరుకోవడమే లక్ష్యం కావాలని అధికారులకు ఆదేశం



**అమరావతి**

రాష్ట్రంలో పీపీపీ విధానంలో నిర్మించ తలపెట్టిన మెడికల్ కాలేజీల పనులు నెల రోజుల్లో ప్రారంభించేలా ఆయా సంస్థలకు అప్పగించాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముందుగా ఫేజ్-1లోని 4 మెడికల్ కాలేజీలు మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని పనులు మొదలు పెట్టాలని సూచించారు. ఫేజ్-2లో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, పార్వతీపురం మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పిల్లర్లతో ఏపీ స్టేట్ హెల్త్ ఇన్వెస్ట్‌మెంట్ పాలసీ 2026-31 త్వరలోనే తీసుకురావాలని నిర్దేశించారు. - మిగతా3లో



## ఏపీ మాజీ ముఖ్యమంత్రి నాదెండ్ల భాస్కరరావు
# కన్నుమూత

- హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రిలో నాదెండ్ల భాస్కరరావు మృతి
- వృద్ధాప్య సమస్యలతో చికిత్స పొందుతూ కన్నుమూత
- 1935 జూన్ 23న గుంటూరులో జన్మించిన నాదెండ్ల భాస్కరరావు



## మల్లికార్జున ఖర్గేకు ఈసీ నోటీసులు

- ప్రధానిపై అనుచిత వ్యాఖ్యలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం
- తీవ్రంగా పరిగణించిన ఎన్నికల సంఘం
- ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్‌తో కూడిన కేంద్ర మంత్రుల బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి విజ్ఞప్తి



## బంగాల్‌లో కాంగ్రెస్ ఖాతా తెరవదు

- మమత ఎంత ప్రయత్నించినా బంగాల్‌లో బాబ్రీ మసీద్ నిర్మించనివ్వం
- అసోంలోనూ దానికి ఘోర ఓటమి తప్పదు
- "నేడు బంగాల్ మొత్తం సిండికేట్‌తో అల్లాడిపోతోంది.
- మే 5వ తేదీ తర్వాత, ఈ సిండికేట్ సభ్యులు బంగాల్ వదలి పారిపోతారు."



## దిగ్బంధనాన్ని తొలగిస్తేనే శాంతి చర్చలకు వస్తాం.. స్పష్టం చేసిన ఇరాన్

- దిగ్బంధనాన్ని తొలగించాలని తాము అమెరికాను అడిగాం
- అందుకు అమెరికా కూడా సిద్ధంగా ఉన్నట్లు తమకు కొన్ని సంకేతాలు అందాయి




## భారత్ వస్తున్న నౌకపై ఇరాన్ దాడి

- హార్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తత
- ఈ నౌక ఇండియాకు వస్తున్నప్పటికీ, అది ఇండియా నౌక కాదు.
- ఈ మూడు నౌకల్లో ఒకటి పనామాకు చెందిన ఎంఎస్‌సీ ఫ్రాన్సెసా కాగా, రెండోది లైబీరియాకు చెందిన ఎపామినోడోస్ అనే నౌక. మూడో నౌక గ్రీక్‌కు చెందిన యుఫోరియా

# ఇకపై వైఎస్సార్సీపీ ఆటలు సాగవు



- జగన్ సహా వైఎస్సార్సీపీ నేతలంతా హత్యా రాజకీయాలు చేస్తున్నారు
- గోరంట్ల బుచ్చయ్య చౌదరి
- వైఎస్సార్సీపీ నాయకులు అరాచకవాదులుగా మారారని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆగ్రహం
- విచ్ఛిన్నకర శక్తులకు తాడేపల్లి ప్యాలెస్ కేంద్రబిందువైందని ఇకపై ఆ పార్టీ నేతల ఆటలు సాగవని వెల్లడి

**అమరావతి**

వైఎస్సార్సీపీ నాయకులు అరాచకవాదులుగా మారారని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ సహా వైఎస్సార్సీపీ నేతలు హత్యా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. పరిటాల రవి కేసు తిరగదోడితే జగన్ ప్రమేయం బయటపడుతుందని పరిటాల హత్య కేసులో హంతకులు ఎవరో తేల్చాలని డిమాండ్ చేశారు. వివేకా హత్యను గుండెపోటుతో - మిగతా3లో



## ఆ సూత్రం ప్రతి నిర్ణయానికి కేంద్ర బిందువుగా ఉండాలి

- 'దేశంపై పౌరులకు, అలాగే ప్రపంచానికి కూడా ఎన్నో గొప్ప అంచనాలు'
- ప్రజా సేవ చేసేవారు జీవితాంతం నేర్చుకునే తత్వానికి ఉదాహరణలుగా నిలవాలి
- దేశవ్యాప్తంగా ఉన్న కోటి మందికి పైగా సివిల్ సర్వెంట్లకు ప్రధాని మోదీ లేఖలు

## పెట్టుబడులకు కేంద్రబిందువుగా
# ఉత్తరాంధ్ర

- 'క్లీన్ ఎనర్జీ ప్లాంట్'కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- ఉత్తరాంధ్రకు రాబోతున్న మరో భారీ ప్రాజెక్టు
- మొత్తం రూ.5,400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న ప్రాజెక్టు
- సుమారు 2,100 మందికి ఉద్యోగ అవకాశాలు లభించే అవకాశం




**అమరావతి**

ఉత్తరాంధ్రకు మరో భారీ ప్రాజెక్టు రాబోతుంది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో రెన్యు ఎనర్జీ గ్లోబల్ సంస్థ 6 గిగా వాట్లకు పైగా ఉత్పత్తి సామర్థ్యంతో క్లీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేయనున్నారు. మొత్తం 5 వేల 400 కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న ఈ ప్రాజెక్టుతో అనకాపల్లి జిల్లా అభివృద్ధికి కీలక అడుగులు పడనున్నాయి. డీకార్బనైజేషన్ రంగంలో ముందంజలో ఉన్న ఈ సంస్థ సుమారు 4 వేల 200 కోట్ల పెట్టుబడితో 6 గిగా వాట్ల సోలార్ ఇంగాట్ వేఫర్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. దీంతో పాటు మరో 12 వందల కోట్ల వ్యయంతో 125 మెగా వాట్ల హైబ్రిడ్ క్యాప్టివ్ రెన్యూవబుల్ పవర్ ప్రాజెక్టును నిర్మించనుంది. ఈ రెండు ప్రాజెక్టులు వచ్చే రెండేళ్లలో పూర్తి కానున్నాయి. వీటి ద్వారా సుమారు 2 వేల వంద మందికి ఉపాధి అవకాశాలు - మిగతా3లో

# ఆన్‌లైన్ గేమింగ్ రూల్స్- మే 1 నుంచే అమల్లోకి

ఆన్‌లైన్ గేమింగ్ చట్టం, నియంత్రణ సంస్థ, ఇతర నిబంధనలు ఈ ఏడాది మే 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ – 2025లోని నిబంధనలు, మార్గదర్శకాల ప్రకారం ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా అనే నియంత్రణ సంస్థను ఏర్పాటు చేయనున్నారు. దీని ఛైర్‌పర్సన్‌గా కేంద్ర ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ అదనపు కార్యదర్శి వ్యవహరించనున్నారు. ఈ ఆన్‌లైన్ గేమింగ్ నియంత్రణ సంస్థలో సభ్యులుగా కేంద్ర హోంశాఖ, ఆర్థిక సేవల విభాగం, సమాచార ప్రసార శాఖ, యువజన, క్రీడా వ్యవహారాల శాఖ, న్యాయ వ్యవహారాల విభాగం సంయుక్త కార్యదర్శులు ఉంటారు. ఈమేరకు వివరాలతో బుధవారం రోజు కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ ఓ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు.




**కేంద్రం నోటిఫికేషన్‌లోని కీలక అంశాలివీ**

ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఓజీఏఐ) అనేది కేంద్ర ఐటీ శాఖ పరిధిలో పూర్తిగా డిజిటల్ రూపంలో కార్యకలాపాలను నిర్వహించనుంది. ఆన్‌లైన్ గేమ్‌ల నియంత్రణ, గుర్తింపు, గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా ఏర్పాటుతో ముడిపడిన నిబంధనలనూ ఇందులో ప్రస్తావించారు. వినోదం కోసం ఆడే సాధారణ గేమ్‌లకు (డబ్బుతో సంబంధం లేనివి) రిజిస్ట్రేషన్ అవసరం లేదు. ఒకవేళ గేమ్ డెవలపర్లు తమది మనీ గేమ్ కాదనే అధికారిక ధ్రువీకరణ పొందాలనుకుంటే స్వచ్ఛందంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బహుమతుల ఆశతో ప్లేయర్లు ఫీజు లేదా డిపాజిట్‌ను చెల్లించి ఆడే గేమ్స్‌ను 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్' నిషేధించింది. ఈ తరహా గేమ్స్‌ను కూడా రిజిస్టర్ చేయరు. ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్ ప్రకారం, ఈ–స్పోర్ట్స్ తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందే. ఒక గేమ్ అనుమతించని సోషల్ గేమా లేదా నిషేధించిన మనీ గేమా అనేది 3 నిర్దిష్ట పరిస్థితుల్లో మాత్రమే ఓజీఏఐ పర్యవేక్షించి, నిర్ణయిస్తుంది. సుమోటోగా విచారణ జరిపి, ఏదైనా గేమ్‌ను ఈ–స్పోర్ట్స్ కేటగిరీ కోసం గుర్తించే క్రమంలో, కేంద్ర ప్రభుత్వ నోటిఫికేషన్ ప్రకారం మాత్రమే గేమ్ గుర్తింపుపై నిర్దిష్ట పర్యవేక్షణ జరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏవైనా నిర్దిష్ట కేటగిరీల సోషల్ గేమ్స్ వివరాలను నోటిఫై చేసే అవకాశాలు ఉంటాయి. అలాంటప్పుడు ఆయా గేమ్స్ గుర్తింపును ఓజీఏఐ పర్యవేక్షిస్తుంది. డేటా నిలుపుదలపై ఆదేశాలను జారీ చేసే అధికారాలూ దీనికి ఉంటాయి.

**వీలైనంత ఈజీగా నిబంధనలు**

"ఆన్‌లైన్ గేమింగ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఓజీఏఐ) నిబంధనలను వీలైనంత ఈజీగా ఉంచేందుకు మేం ప్రయత్నించాం. వినోదం కోసం ఆడే గేమ్స్‌ను రిజిస్ట్రేషన్ చేసుకోవడం అనేది ఆప్షనల్ మాత్రమే. వాటిని తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోమని మేం చెప్పట్లేదు. గేమ్స్ ఆడే వినియోగదారుల భద్రతకు సంబంధించిన అంశాలను కూడా ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ యాక్ట్‌లో స్పష్టంగా నిర్వచించాం. ఈ చట్టం రియల్ మనీ గేమ్‌లను బ్యాన్ చేసింది. ఇక ఇదే సమయంలో ఈ–స్పోర్ట్స్, సోషల్ గేమ్‌లను ప్రమోట్ చేసింది. ఈ చట్టంపై 2025 అక్టోబరులో పరిశ్రమల వర్గాల నుంచి కేంద్ర ఐటీశాఖకు 2,500 సలహాలు, సూచనలు అందాయి" అని కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కృష్ణన్ తెలిపారు.

**ఈ–స్పోర్ట్స్ రిజిస్ట్రేషన్ ఎలా జరుగుతుంది?**

ఈ–స్పోర్ట్స్ రిజిస్ట్రేషన్ కోసం గేమ్ డెవలపర్లు, నిర్వాహకులు ఓజీఏఐ ఏర్పాటు చేసిన అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. గేమ్‌కు సంబంధించిన మెకానిక్స్, సాఫ్ట్‌వేర్ కోడ్ సారాంశం, అది కేవలం నైపుణ్యం ఆధారిత గేమ్ అని నిరూపించే పత్రాలను సమర్పించాలి. కంపెనీ యజమానులు, డైరెక్టర్ల గుర్తింపు పత్రాలను కూడా తప్పనిసరిగా ఇవ్వాలి. ఈ గేమ్ ఛాన్స్ (అదృష్టం)పై కాకుండా ప్లేయర్ నైపుణ్యంపై మాత్రమే ఆధారపడి ఉందని అథారిటీ నిర్ధారిస్తుంది. ప్లేయర్ల నుంచి పందేలు, బెట్టింగ్ వేయించుకోవడం లేదు అనేది సైతం ధ్రువీకరిస్తారు. గేమ్ సాఫ్ట్‌వేర్‌ను కేంద్ర ఐటీ శాఖ నిపుణులు పరీక్షించి, అందులో మాల్‌వేర్ లేదా డేటా ఉల్లంఘనలు ఉన్నాయా లేవా అనేది తెలుసుకుంటారు.

# బంగాల్‌లో కాంగ్రెస్ ఖాతా తెరవదు

మమతా దీదీ ఎంత ప్రయత్నించినప్పటికీ, బంగాల్‌లో బాబ్రీ మసీదును నిర్మించనివ్వమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా తేల్చిచెప్పారు. బంగాల్‌లో ప్రస్తుతం సిండికేట్ రాజ్ నడుస్తోందని, అవినీతి తాండవిస్తోందని, శాంతి భద్రతలు క్షీణించాయంటూ బుధవారం విమర్శల వర్షం కురిపించారు. బంగాల్?లో మే 23న మొదటి దశ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ఉత్తర 24 పరగణా జిల్లాలోని దమ్‌దమ్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో అమిత్? షా మాట్లాడుతూ టీఎంసీ, కాంగ్రెస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు.



"నేడు బంగాల్ మొత్తం సిండికేట్‌తో అల్లాడిపోతోంది. మీరు సిమెంట్, ఇటుకలు, ఇసుక ఇలా ఏది కొనాలన్నా సిండికేట్‌కు డబ్బులు చెల్లించాలి. కానీ దమ్‌దమ్ ప్రజలారా, నా వాగ్దానాన్ని గుర్తుంచుకోండి. మే 5వ తేదీ తర్వాత, ఈ సిండికేట్ సభ్యులు బంగాల్ వదలి పారిపోతారు."

రాష్ట్రంలో పారిశ్రామిక పతనానికి తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని అమిత్ షా ఆరోపించారు. "దీదీ వల్ల పరిశ్రమలు వెళ్లిపోయాయి. కానీ బీజేపీ వల్ల ఈ సిండికేట్? గూండాలు బంగాల్ నుంచి పారిపోతారు" అని అమిత్? షా అన్నారు. "హుమాయూన్? కబీర్ పేరు చెప్పి మమతా బెనర్జీ బాబ్రీ మసీదు నిర్మించాలని అనుకుంటున్నారు. చింతించకండి. నేను స్పష్టంగా చెబుతున్నాను. మమతా దీదీ, మీరు ఎంత ప్రయత్నించినా బీజేపీ బంగాల్?లో బాబ్రీ మసీదును నిర్మించనివ్వదు" అని అమిత్? షా స్పష్టం చేశారు.

**ఏ గూండా మహిళల వైపు కన్నెత్తి చూడకుండా చేస్తా!**

మహిళా భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తూ, 'ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజ్, దుర్గాపుర్ మెడికల్ కాలేజ్, సౌత్ కోల్‌కతా లా కాలేజ్ వంటి సంస్థల్లో జరిగిన ఘటనలు రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎంత దారుణ స్థితిలో ఉన్నాయో చూపిస్తున్నాయని' అమిత్ షా విమర్శించారు.

"మమతా బెనర్జీ ప్రభుత్వ హయాంలో బంగాల్ ఆడబిడ్డలకు ఏమాత్రం రక్షణ లేకుండా పోయింది. రాత్రిపూట మహిళలు బయటకు రావడంపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటు. అయితే మే 5 తర్వాత ఒక చిన్నారి తన స్కూటర్?పై బయటకు వెళ్లినా, ఏ గూండా కూడా ఆమె వైపు కన్నెత్తి చూడలేడని నేను వాగ్దానం చేస్తున్నాను" అని అమిత్? షా హామీ ఇచ్చారు.

బంగాల్?కు ఇదొక కొత్త ఆరంభమని, రాష్ట్ర సాంస్కృతిక, రాజకీయ వారసత్వమైన 'సోనార్ బంగ్లా' కలను సాకారం చేసేందుకు బీజేపీ కృషి చేస్తుందని షా చెప్పారు. 'బంగాల్ ఆడబిడ్డలను భయం నుంచి విముక్తి చేసేందుకు మేము కృషి చేస్తాం. 29వ తేదీన మీరందరూ ఓటు వేయాలి. చొరబాటుదారులు లేని బంగాల్‌ను సృష్టించాలి' అని ఓటర్లకు అమిత్ షా విజ్ఞప్తి చేశారు.

**కాంగ్రెస్ ఖాతా తెరవదు!**

మరోవైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై కూడా అమిత్? షా తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అతిపెద్ద ఓటమి తప్పదని పేర్కొన్నారు.

"తమిళనాడు, పుదుచ్చేరిల్లో వారు (కాంగ్రెస్?) రెండంకెల సంఖ్య కూడా దాటరని రాహుల్ గాంధీకి చెప్పాలని అనుకుంటున్నాను. బంగాల్‌లో అయితే వాళ్లు కనీసం ఖాతా కూడా తెరవలేకపోవచ్చు. అసోంలో కాంగ్రెస్ అత్యంత ఘోరమైన ఓటమిని చవిచూస్తుంది. మమతా దీదీ మీరు అదే కాంగ్రెస్‌తో కలిసి కూర్చున్నారు. మీ పరిస్థితి కూడా అధ్వాన్నంగా మారనుంది."

**మొదటి దశ ఎన్నికల ప్రచారానికి తెర**

బంగాల్‌లో 294 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వీటికి రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఏప్రిల్? 23న 152 స్థానాలకు గాను మొదటి దశ పోలింగ్ జరగనుంది. రెండో దశలో మిగిలిన 142 స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. ఓట్ల లెక్కింపు మే 4న చేస్తారు. కాగా, వరుసగా నాలుగోసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని తృణమూల్ కాంగ్రెస్ చూస్తుం డగా, గత ఎన్నికల్లో 77 స్థానాలు గెలుచుకున్న బీజేపీ, ఈసారి ఎలాగైనా అధికారం చేజిక్కించుకోవాలని ప్రయత్నిస్తోంది.

# రక్త పరీక్షలు లేకుండానే కిడ్నీ వ్యాధుల గుర్తింపు

**రోగి శ్వాసతోనే వ్యాధి నిర్ధరణ**

**ప్రారంభ దశలోనే సమస్య గుర్తింపు**

**ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సదస్సులో కోల్‌కతా మెడికల్ కాలేజ్?కు ప్రశంసలు**

నేటి ఆధునిక యుగంలో కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్- ఏఐ) చేస్తున్న పనులు అన్నీ ఇన్నీ కావు. ప్రతిరంగాల్లోనూ ఏఐ వినియోగం భారీగా పెరుగుతోంది. వైద్యరంగంలో కృత్రిమ మేధ క్రమంగా విస్తరిస్తోంది. సాధారణంగా రోగికి ఉన్న సమస్యను గుర్తించేందుకు రక్త, మూత్ర పరీక్షలు నిర్వహించి సంబంధిత సమస్యపై ఓ నిర్ధరణకు వస్తారు వైద్యులు. అయితే, ఇకపై అలాంటి అవసరం లేకుండానే కోల్‌కతా మెడికల్? కాలేజీ ఓ వినూత్న పరికరాన్ని అభివృద్ధి చేసింది. దాని ద్వారా ఎలాంటి వైద్య పరీక్షలు లేకుండానే, కేవలం రోగి శ్వాస ద్వారా కిడ్నీ ఆరోగ్య పరిస్థితిని నిర్ధరించే అవకాశం కలిగింది.







**ఈ పరికరం ఎలా పనిచేస్తుంది?**

ఈ అత్యాధునిక పరికరాన్ని కృత్రిమ మేధస్సు సహాయంతో తయారు చేశారు. రోగి ఊపిరిలోని 'వోలటైల్ ఆర్గానిక్ కంపౌండ్స్' అనే రసాయనాలను గుర్తించడం ద్వారా కిడ్నీ పనితీరును అంచనా వేస్తుంది. ముఖ్యంగా అమోనియా, డైమెథిలమైన్, ట్రైమెథిలమైన్ వంటి నైట్రోజన్ వ్యర్థ పదార్థాలు శ్వాస ద్వారా బయటకు వస్తాయి. వీటి స్థాయిలను విశ్లేషించి కిడ్నీ పరిస్థితిని అంచనా వేసేందుకు సాయపడుతుంది.

**సమస్యను సులభంగా గుర్తించే పరికరం!**

వైద్య నిపుణుల ప్రకారం, కిడ్నీలు సరిగా పనిచేయకపోతే శరీరంలో యూరియా వంటి వ్యర్థాలు పేరుకుపోతాయి. ఇవి నోటి బాక్టీరియాతో కలిసినప్పుడు అమోనియాగా మారి ఊపిరిలో ప్రత్యేకమైన దుర్వాసనను కలిగిస్తాయి. ఇది మూత్ర వాసనను తలపించే విధంగా ఉంటుంది. అలాగే డైమిథిలమైన్, ట్రైమిథిలమైన్ వంటి సమ్మేళనాలు అధికంగా ఉత్పత్తి అవుతాయి. ఈ మార్పులను ఈ పరికరం కచ్చితంగా గుర్తిస్తుంది. అంతేకాదు, ఈ విధానం ద్వారా కిడ్నీ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చునని, చికిత్సను ముందుగానే ప్రారంభించవచ్చునని నెఫ్రాలజీ విభాగాధిపతి సౌగత దాస్‌గుప్తా తెలిపారు. ఫలితంగా రోగులకు వచ్చే సమస్యలు తగ్గడమే కాకుండా వైద్య ఖర్చులు కూడా తగ్గుతాయని ఆయన పేర్కొన్నారు.

**ఐఐటీ ఖరగపుర్ సహకారంతో అభివృద్ధి!**

ఈ ప్రాజెక్ట్‌ను ఐఐటీ ఖరగపుర్ సహకారంతో అభివృద్ధి చేశారు. ఆ సంస్థకు చెందిన ఇద్దరు ప్రొఫెసర్లు తరుణ్‌కాంతి భట్టాచార్య, శ్యామల్ దాస్ మండల్ ఈ పరిశోధనకు ముఖ్య పాత్ర పోషించారు. వైద్య శాస్త్రం, ఆధునిక సాంకేతికతల సమ్మేళనంగా ఈ పరికరం రూపొందింది. ఇప్పటివరకు సుమారు 50 మంది రోగుల ఊపిరి నమూనాలను ప్రయోగాత్మకంగా పరీక్షించారు. ఈ పరీక్షల ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని నిపుణులు వెల్లడించారు. దీంతో వైద్య రంగంలో ఈ సాంకేతికతపై ఆసక్తి పెరిగింది.

అంతేకాదు, ఈ విజయం జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొందింది. ఇటీవలే దిల్లీలో జరిగిన కృత్రిమ మేధస్సు సదస్సులో కూడా ఈ ప్రాజెక్ట్‌కు ప్రత్యేక ప్రశంసలు లభించాయి. ఈ సరికొత్త సాంకేతికత బంగాల్? ఆరోగ్య సంరక్షణ రంగంలో విప్లవాత్మక చర్యగా నిలిచింది. దీని ద్వారా మూత్రపిండాల వ్యాధుల నిర్ధారణలో సమూల మార్పులు తీసుకురాగలదని నిపుణులు భావిస్తున్నారు.

కొద్దిరోజుల క్రితం, ఐఐటీ కాన్పూర్ శాస్త్రవేత్తలు ¬×సాంకేతికత ఆధారంగా కృత్రిమ చేయిను రూపొందించారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఐఐటీ కాన్పూర్‌లోని ఇన్‌క్యూబేషన్ అండ్ ఇన్నోవేషన్ సెంటర్‌లో దాన్ని అభివృద్ధి చేశారు. స్టార్టప్ లైఫ్ అండ్ లింబ్ దాన్ని తయారు చేసింది. అయితే, నూతన ఆవిష్కరణ ద్వారా చేతిని కోల్పోయిన వారికి కొత్త ఆశలు చిగురించాయి. స్టార్టప్ ప్రతినిధి దివ్యాంశీ శర్మ వివరాల ప్రకారం, ఈ కృత్రిమ చేయిని రెండు ప్రధాన వేరియంట్లలో అందుబాటులోకి తీసుకొచ్చారు. అందులో మొదటిది బయో గ్లాస్ వేరియంట్. ఈ మోడల్‌లో మొత్తం 12 రకాల వైవిధ్యాలు ఉన్నాయి. సాధారణ మనిషి చేతి కదలికల మాదిరిగా ఆ ఆర్టిఫిషియల్ హ్యాండ్ పనిచేస్తుంది. అంటే చేతిని వివిధ దిశల్లో తిప్పడం, వస్తువులను పట్టుకోవడం, రోజువారీ పనులు చేయడం వంటి పనులు సులభంగా చేయవచ్చునని తెలిపారు. యూజర్ అవసరాలకు అనుగుణంగా కదలికలను నియంత్రించగలగడం దీని ప్రత్యేకత అని చెప్పారు. దీంతో వాడే వ్యక్తికి సహజమైన అనుభూతి కలిగేలా డిజైన్ చేశారు.

## ఆ సూత్రం ప్రతి నిర్ణయానికి కేంద్ర బిందువుగా ఉండాలి

'నాగరికదేవో భవ' (పౌరుడే దైవం) అనే సూత్రం ప్రతి ప్రభుత్వ నిర్ణయానికి కేంద్ర బిందువుగా ఉండాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. ప్రభుత్వం తన సామర్థ్యం మేరకు ప్రజలకు అత్యుత్తమ సేవలు అందించాలని తెలిపారు. ప్రభుత్వ పాలన కరుణ, దయల ఆధారంగా సాగాలని, ప్రజా సేవ చేసేవారు జీవితాంతం నేర్చుకునే తత్వానికి ఉదాహరణలుగా నిలవాలని అన్నారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా ఉన్న కోటి మందికి పైగా సివిల్ సర్వెంట్లకు ప్రధాని మోదీ లేఖలు రాశారు. పౌర సేవల దినోత్సవానికి ఒక రోజు ముందు ఏప్రిల్ 20న రాసిన ఈ లేఖలను హిందీ, ఇంగ్లీష్, మరాఠీ, ఒడియా, గుజరాతీ, బెంగాలీ, కన్నడ, పంజాబీ, అస్సామీ, మలయాళం, తెలుగు, తమిళం భాషల్లో విడుదల చేశారు. వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాలు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అంతటా ఈ సందేశం విస్తృతంగా చేరేలా చర్యలు తీసుకున్నారు. 21వ శతాబ్దం గొప్ప సవాళ్లతో పాటు అపారమైన అవకాశాలకు కూడా వేదికగా నిలుస్తోందని ప్రధానమంత్రి మోదీ అన్నారు. ప్రతిరోజూ పోకడలు మారుతున్నాయని, కొత్త సాంకేతికతలు ఆవిర్భవిస్తున్నాయని, నూతన ఆవిష్కరణలు నిరంతరం జరుగుతున్నాయని పేర్కొన్నారు. దేశంపై పౌరులకు, అలాగే ప్రపంచానికి కూడా ఎన్నో గొప్ప అంచనాలు ఉన్నాయని తెలిపారు.

"ఈ చారిత్రక కాలాన్ని అత్యుత్తమ రీతిలో సద్వినియోగం చేసుకునేలా ప్రభుత్వ సేవలు, పని సంస్కృతి తీర్చిదిద్దటం చాలా ముఖ్యం. ఈ దిశగా 'ఐ+టూ కర్మయోగి' వంటి వేదికలను ఉపయోగించుకుంటూ, నేర్చుకోవడాన్ని జీవితకాల అలవాటుగా మలచుకోవడం ఎంతో అవసరం. భారత్ మరింత ఉన్నతంగా ఎదగడం కోసం, మీరు మిమ్మల్ని మీరు మరింత మెరుగుపరుచుకునే మార్గాన్ని ఎంచుకుంటున్నారు. వ్యక్తిగత ఎదుగుదలకు, మన వృత్తిపరమైన సామర్థ్యాలను పెంపొందించుకోవడానికి ఇటువంటి వేదికలు ఎంతో అవసరమని నేను ఎల్లప్పుడూ నమ్ముతాను. కొత్త విషయాలను కనుగొనడం జీవితంలోని అత్యుత్తమ విషయాల్లో ఒకటి. ఆ అన్వేషణా స్ఫూర్తిని ఎల్లప్పుడూ సజీవంగా ఉంచుకోవాలి. ఈ సూత్రంతోనే మేము మిషన్ కర్మయోగిని ప్రారంభించాము. ఒకవైపు ఇది శిక్షణతో పాటు కొత్త విషయాలు నేర్చుకోవడానికి సాయపడుతుంది. కానీ, అదే సమయంలో ఒక ప్రభుత్వం తన సామర్థ్యానికి తగ్గట్టుగా పౌరులకు సేవ చేయాలి. పరిపాలన కరుణపై ఆధారపడి ఉండాలి. ప్రజా సేవ చేసేవారు జీవితకాల అభ్యాసానికి అత్యుత్తమ ఉదాహరణలుగా నిలవాలి. మన ప్రయత్నాల వేగం, స్థాయి, దిశ, తీవ్రత ఈ దార్శనికత ద్వారా నిర్దేశించాలి. ప్రతి నిర్ణయానికి 'నాగరిక్‌దేవో భవ' సూత్రం కేంద్రంగా ఉండాలి. సాంకేతికతకు సిద్ధమవ్వడం, మన సంప్రదాయాలను అర్థం చేసుకోవడం, పౌర కేంద్రిత దృక్పథంతో స్పష్టమైన ఫలితాలను సాధించడం ఈ మూడు సాధన సప్తాహ్ లక్ష్యాలు." వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా ఏప్రిల్ 2–8 నిర్వహించిన సాధన సప్తాహ్?లో దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు అవసరమైన సామర్థ్యాలను పెంపొందించడానికి రూపొందించిన వ్యవస్థీకృత సామర్థ్య నిర్మాణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఐ+టూ కర్మయోగి వేదిక ద్వారా ప్రభుత్వ అధికారులు విస్తృతంగా పాల్గొన్నారు. ఇందులో 46 లక్షల మందికి పైగా అభ్యాసకులు 3.1 కోట్లకు పైగా కోర్సులను పూర్తి చేశారు. వారిలో సుమారు 33.4 లక్షల మంది అభ్యాసకులు నాలుగు గంటలకు పైగా నేర్చుకోవడం ఆనందంగా ఉందని ప్రధానమంత్రి అన్నారు. కాగా వీరందరికి ప్రధానమంత్రి ప్రశంసా పత్రాలను కూడా జారీ చేశారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 21న సివిల్ సర్వీసెస్ దినోత్సవం జరుపుకొంటారు. 1947లో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన చారిత్రాత్మక ప్రసంగానికి గుర్తుగా నిర్వహిస్తారు.

## మల్లికార్జున ఖర్గేకు ఈసీ నోటీసులు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో విపక్షనేత మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. తాజాగా ఎన్నికల సంఘం కూడా దీనిని తీవ్రంగా పరిగణించింది. ఈ క్రమంలోనే ఖర్గేకు నోటీసులు జారీ చేసింది. 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేసింది. తమిళనాడు, బంగాల్ (తొలిదశ)లో పోలింగ్‌కు ఒకరోజు ముందు ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. అంతకుముందు మల్లికార్జున ఖర్గేపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్మలా సీతారామన్, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్?తో కూడిన కేంద్ర మంత్రుల బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి విజ్ఞప్తి చేసింది. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు, జాతీయ పార్టీ అధ్యక్షుడు ఖర్గే ప్రధాని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు అత్యంత హేయమని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఇది కేవలం ప్రధానిని మాత్రమే కాకుండా కోట్లాది మంది ప్రజల తీర్పును అవమానించడమే అని మండిపడ్డారు. తమిళనాడు, బంగాల్ ఎన్నికల్లో ఓటమి భయంతోనే కాంగ్రెస్ పార్టీ ప్రధానిపై వ్యక్తిగతంగా విద్వేషం వెళ్లగక్కుతోందని నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ఖర్గే వ్యాఖ్యలు దేశ గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని కేంద్రమంత్రి కిరణ్ రిజిజు అన్నారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రుల అభ్యర్థనను పరిగణంలోకి తీసుకున్న ఈసీ, మల్లికార్జున ఖర్గేకు నోటీసులు జారీ చేసింది.

## భారత్ వస్తున్న నౌకపై ఇరాన్ దాడి..

హోర్ముజ్ జలసంధి వద్ద వాణిజ్య నౌకలపై ఇరాన్ సైన్యం కాల్పులు జరిపిన సంగతి తెలిసిందే. ఈ కాల్పులకు గురైన మూడు నౌకల్లో ఒకటి భారత్‌కు వస్తున్న నౌక కూడా ఉంది. ఈ నౌక ఇండియాకు వస్తున్నప్పటికీ, అది ఇండియా నౌక కాదు. ఈ నౌకలపై కాల్పులు జరపడంతోపాటు, వాటిని ఐఆర్‌జీసీ (ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్) స్వాధీనం చేసుకుంది. ఈ మూడు నౌకల్లో ఒకటి పనామాకు చెందిన ఎంఎస్‌సీ ఫ్రాన్సెసా కాగా, రెండోది లైబీరియాకు చెందిన ఎపామినోడోస్ అనే నౌక. మూడో నౌక గ్రీక్‌కు చెందిన యుఫోరియా. ఇందులో ఎపామినోడోస్ అనే నౌక దుబాయ్ నుంచి ఇండియాలోని గుజరాత్, ముంద్రా పోర్టుకు వస్తున్నట్లు మ్యారిటైమ్ ట్రాఫిక్ డాటా ద్వారా తెలుస్తోంది. తాజాగా నౌకలపై ఇరాన్ దాడి చేయడంతో హోర్ముజ్ జలసంధి వద్ద మరింత ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గత వారం ఇండియా నౌకపై ఐఆర్‌జీసీ దాడి చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఇండియా.. ఇరాన్ రాయబారికి నోటీసులు జారీ చేసింది. ఇటీవల రెండు ఇరాన్ నౌకల్ని గల్ఫ్ ఆఫ్ ఒమన్ వద్ద అమెరికా దిగ్బంధించిన సంగతి తెలిసిందే. బదులుగా ఇరాన్.. ఈ నౌకలపై దాడి చేసి, వాటిని తమ అధీనంలోకి తీసుకుంది. ఒకవైపు కాల్పుల విరమణకు అమెరికా అంగీకరించినప్పటికీ, ఇరాన్ మాత్రం అంగీకరించడం లేదు. అమెరికాతో శాంతి చర్చలకు కూడా ఇరాన్ విముఖత చూపుతోంది. మరోవైపు 'దేశ్ గరిమ' అనే భారత నౌక ముంబై తీరానికి చేరుకుంది. ఇందులో 31 మంది సిబ్బంది ఉన్నారు. అలాగే, భారీ స్థాయిలో ముడి చమురు ఉంది. ఈ నౌక హోర్ముజ్ నుంచి ఈ నెల 18న బయల్దేరింది. ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి హోర్ముజ్ జలసంధి నుంచి ఇండియా చేరుకున్న పదో భారత నౌక ఇది.

## దిగ్బంధనాన్ని తొలగిస్తేనే శాంతి చర్చలకు వస్తాం.. స్పష్టం చేసిన ఇరాన్

అమెరికా–ఇరాన్ దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం గడువు ఇవాళ్టితో ముగిసింది. అయినా ఇస్లామాబాద్ వేదికగా రెండో విడత శాంతి చర్చలపై సందిగ్ధం వీడలేదు. ఏప్రిల్ 8న కుదిరిన రెండు వారాల కాల్పుల విరమణ ఒప్పందాన్ని మరికొన్ని రోజులు పొడిగించుకోనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అయితే ఈ ప్రకటనను ఇరాన్ పెద్దగా పట్టించుకోవడంలేదు. హర్మూజ్‌లో తమ నౌకలపై అమెరికా దిగ్బంధనాన్ని తొలగిస్తేనే తాము చర్చలకు వస్తామని తెగేసి చెప్పింది. ఐక్యరాజ్యసమితిలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరావానీ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికాతో రెండోవిడత చర్చలు జరిపేందుకు తాము సిద్ధమేనని పేర్కొన్నారు. అయితే హర్మూజ్‌లో తమ నౌకలపై కొనసాగుతోన్న దిగ్బంధనాన్ని అమెరికా ఎత్తివేయాలని షరతు విధించారు. తమ నౌకలను దిగ్బంధించడంతో.. అమెరికా కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిందని ఇరావానీ అన్నారు. దిగ్బంధనాన్ని తొలగించాలని తాము అమెరికాను అడిగామని, అందుకు అమెరికా కూడా సిద్ధంగా ఉన్నట్లు తమకు కొన్ని సంకేతాలు అందాయని ఇరావానీ అన్నారు. దిగ్బంధనం తొలగించిన వెంటనే.. ఇస్లామాబాద్‌లో చర్చలు ప్రారంభమవుతాయన్నారు. అమెరికా చర్చలు కాకుండా యుద్ధం చేయాలని అనుకుంటే అందుకు కూడా తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు.

# జలధార జల హారతితో కంచాలమ్మ గండి చెరువు పునర్జీవనం కల్పించాలి

## మాండవ్య నది అభివృద్ధికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దిశానిర్దేశం

## సమగ్ర ప్రణాళికలు రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలి

## జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

**రాయచోటి, ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** జిల్లాలో జలవనరుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "జలధార జల హారతి" కార్యక్రమానికి భాగంగా రాయచోటి మండలం ఎగువ అబ్బవరం వద్ద ఉన్న కంచాలమ్మ గండి చెరువును బుధవారం రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖామాత్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఇరిగేషన్, డ్వామా అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ మాండవ్య నది నుంచి చెరువుకు వచ్చే నీటి ప్రవాహ మార్గాన్ని పరిశీలించి, ప్రస్తుత పరిస్థితులపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాండవ్య నదిని పూర్తిగా శుభ్రపరిచి, నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. నదిలో అవసరమైన ప్రదేశాల్లో కొత్త చెక్ డ్యాములు నిర్మించడం, ఇప్పటికే దెబ్బతిన్న చెక్ డ్యాములను మరమ్మతు చేయడం ద్వారా నీటి నిల్వ పెంపుతో పాటు భూగర్భ జలాల స్థాయిని గణనీయంగా పెంచవచ్చని ఆయన పేర్కొన్నారు. కంచాలమ్మ గండి చెరువుకు నీరు చేరే సప్లై ఛానల్‌ను సరిచేసి, ఎక్కడైనా అడ్డంకులు ఉన్నా తొలగించి, నీటి ప్రవాహం నిరంతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కలెక్టర్‌ను కోరారు. చెరువు పునరుద్ధరణతో పరిసర ప్రాంతాల్లో వ్యవసాయానికి ఊతం లభించడంతో పాటు తాగునీటి సమస్యలు కూడా తగ్గుముఖం



పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా మాండవ్య నదిని కేవలం నీటి వనరుగా మాత్రమే కాకుండా, అందంగా తీర్చిదిద్దేలా బ్యూటిఫికేషన్ కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. గాలివీడు రింగ్ రోడ్ సమీపంలో ఉన్న ట్యాంకును కూడా కలెక్టర్ తో కలిసి మంత్రి పరిశీలించి, నీటి ప్రవాహ పరిస్థితులను అంచనా వేసి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. మంత్రిగారి సూచనల మేరకు



చేపట్టాల్సిన అన్ని పనులపై సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసి, తక్షణమే ప్రతిపాదనలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వివిధ అంశాలలో వేగవంతమైన చర్యలు తీసుకొని, జలధార కార్యక్రమాన్ని ఫలితాల ఆధారితంగా విజయవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్, డ్వామా మరియు సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు.

## మహాభారతం ఒక పురాతన భారతీయ ఇతిహాసం

**మహాభారతం ను ప్రారంభించిన ఏపీ రవాణా,యువజన,క్రీడల,శాఖ మంత్రి వర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**రామాపురం ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** మహాభారతం ఒక పురాతన భారతీయ ఇతిహాసం అని కొనియాడారు ఏపీ రవాణా,యువజన,క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు..రామాపురం మండలం కేంద్రంలోని నల్లగుట్టపల్లికి చెందిన రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాభారతం కార్యక్రమంలో ఆయన అతిథిగా హాజరై మండల టిడిపి శ్రేణులు,కార్యకర్తలు,అభిమానులతో కలిసి కార్యక్రమాన్నికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం సైన్స్ కాలంలో ను మహాభారతం కు ఎంతో ప్రాధాన్యత సంతరించుకొందన్నారు. సంప్రదాయాలు, వ్యక్తిత్వం,భక్తి భావం పెంపొందేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరం అన్నారు. మహాభారతం ఏర్పాటు చేసిన రమేష్ రెడ్డిని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, వెంకటరామిరెడ్డి నాగ సుబ్బారెడ్డి,సహదేవరెడ్డి,శివారెడ్డి, రేఖం బ్రదర్స్ మరియు గంప సుబ్బారాయుడు వెంకట సుబ్బయ్య మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన డ్వామా పిడి వెంకటరత్నం.



**రామాపురం ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నల్లగుట్ట పల్లె గ్రామ పంచాయతీ లో జలధార -జలహరతి కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న బిల్లిగుట్ట చెరువు కాలువ పనిని పరిశీలించారు. మండల లో ఉన్న 89 చెరువుల కాలువలు యందు వెంటనే పూడికతీత పనులు మాత్రమే చేసి జూన్ నెల చివరి నాటికి పూర్తి చేయాలని తెలిపారు. మరియు ఉపాధి హామీ కూలీలకు వెసవి కాలంలో పని దగ్గర తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై అవగాహన కల్పించారు. మండలం లో మరింత మంది కూలీల సంఖ్య పెంచె విధంగా, పనికి హాజరు అయిన ప్రతి కూలీ కి 307 రూపాయలు వచ్చె విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీ రేహునుమ ఈ టెక్నో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఘనంగా వార్షిక వేడుకలు




**రామాపురం ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా రామాపురం మండలంలోని గువ్వల చెరువు శ్రీ రేహునుమా ఈ టెక్నో స్కూల్ లో బుధవారం విద్య సంవత్సరం ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లితండ్రులు ఉపాధ్యాయులు అందరూ కూడా భాగ్య సమమై ఘనంగా నిర్వహించారు యజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సలహాలు సూచనలు తీసుకొని విద్యార్థులు దినాభివృద్ధిగా నడపబోతున్న వంటి విద్య సంస్థలో విద్యార్థుల యొక్క తరగతి దూసుకు వెళు తున్నా శ్రీ రేహునుమా ఈ టెక్నో ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ రెహునుమా, హెడ్మాస్టర్ షేక్ దర్బార్ షావలి ఉపాధ్యాయులు శివశంకర్,కృష్ణవేణి, భాగ్య, నజిమా,అస్పియా, శ్రీలక్ష్మి ఇమ్రాన్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో విద్యార్థులకు అందిస్తున్న సహకారం పట్ల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## పోషకాహారం తీసుకుంటే తల్లి-శిశువుల ఆరోగ్యం కాపాడవచ్చు

**తోటపల్లిలో ఉత్సాహంగా పోషణ పక్వాడా కార్యక్రమం**



**ఎటపాక, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండల పరిధిలోని తోటపల్లి గ్రామంలో బుధవారం 'పోషణ పక్వాడా' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రాధ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారులకు పోషకాహారంపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాధ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి గర్భిణీలు, బాలింతలు సమతుల ఆహారం తీసుకోవడం ఎంతో కీలకమని పేర్కొన్నారు. చిన్నారుల శారీరక-మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారం అత్యంత అవసరమని వివరించారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలతో తక్కువ ఖర్చుతోనే బలవర్ధక ఆహారం తయారు చేసుకోవచ్చని సూచించారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన పోషకాహార పదార్థాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. వివిధ రకాల తృణధాన్యాలు, మొలకెత్తిన విత్తనాలు, పండ్ల ప్రాముఖ్యతను కార్యకర్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త సుశీల, స్థానిక మహిళలు, సిబ్బంది మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా తానేం లో పాఠశాల వార్షికోత్సవం వేడుకలు



**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్:**పొందూరు మండలం తానేం గ్రామంలో. ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు బెండి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పప్పల రమణమూర్తి , బి స్వప్న ,ఎం గోవింద రావు , పెద్దలు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే

**రాజాపేట :** రాజపేట మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం 2 లో గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ పార్వతి ముందుగా తల్లుల సమావేశం ఏర్పాటు చేసి తమ అంగన్వాడి కేంద్రం లో ప్లే స్కూల్ ద్వారా పిల్లలకు ఏ విధంగా ఆటపాటల ద్వారా విద్యను అందించటం, వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి పౌష్టికాహారాన్ని అందజేయడం, అలాగే ప్రతి నెల బరువు ఎత్తును సరి చూసుకుంటూ బరువు తక్కువగా ఉన్న పిల్లలకు అదనపు పౌష్టికాహారాన్ని ఇస్తూ తల్లులకు తగిన సలహాలు సూచనలు అందజేస్తూ, గర్భిణీ బాలింతలకు తగిన పౌష్టికాహారాన్ని ఇస్తూ ప్రతి నెల అంగన్వాడీ కేంద్రంలో రెండో శనివారం రోజున ఆరోగ్య సిబ్బందిచే ఆరోగ్య తనిఖీలు చేయిస్తూ సేవలను అందిస్తున్నామని తెలియజేశారు .అలాగే ఈ సంవత్సరం ఐదు సంవత్సరాలు పూర్తి అయిన పిల్లలు ప్లే స్కూల్ విద్యను పూర్తి చేసుకుని వచ్చే సంవత్సరానికి ఒకటో తరగతికి వెళ్తున్న పిల్లలు యొక్క ప్రోగ్రెస్ కార్డును తల్లిదండ్రులకు వివరిస్తూ వారికి అందజేశారు. అదేవిధంగా ఈ సేవలన్నీ ఆన్లైన్ లో ఏవిధంగా పొందుపరుస్తున్నామో తల్లులకు వివరించారు. కార్యక్రమంలో తల్లులు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రానికి పంపించిన తర్వాత మా పిల్లలు అన్ని ఆటలలో పాటల్లో చురుగ్గా ఉంటున్నారని అంగన్వాడీ కేంద్రానికి పంపించడం తమకు చాలా సంతోషంగా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లులుఎర్రగోకుల సంతోష, దుబ్బాసి వెన్నెల, పోలిమేర ప్రభావతి, కొత్త భానుప్రియ, పెద్దోళ్ల సరిత, మేకల పవిత్ర, మామిడి మల్లీశ్వరి ఆయమ్మ కోయ విజయ చిన్నారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ప్రీస్కూల్ చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ

**పౌష్టికాహారం,పాఠ్యపుస్తకాలను అందజేసిన మంత్రి సీతక్క**

ములుగు : ములుగు జిల్లా మంగపేట గ్రామ పరిధిలోని శాంతినగర్ గుత్తి కోయగుంపులోని అంగన్వాడీ చిన్నారులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి,సరఫరా,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి అదనపు జత ఏకరూప దుస్తులను,మూడేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం 'బాలామృతం', ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, పెన్నులను అందజేశారు.

## గిరిజన గ్రామాలకు తారుతారోడ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేసినట్లు ఇంజనీరింగ్ విభాగం అధికారులు గూగుల్ మ్యాప్ లో చూపిస్తున్నారు.

### కనీసం మట్టి రోడ్లు నిర్మాణమే సక్రమంగా జరగలేదు.

### తారు రోడ్ల నిర్మాణం ఎక్కడ చేపట్టారోభూతద్దం ద్వారా వెతికిన కనిపించట్లేదు.



**అనంతగిరిమండలం. ఏప్రిల్ 22. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మారుమూల గిరిజన పల్లెలకు సరైన రహదారుల సౌకర్యం లేక పల్లె గిరిజనులు అష్ట.కష్టాలు పడుతూ తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న దృశ్యాలను పత్రికల ద్వారా మీడియా ఛానల్స్ ద్వారా తెలుసుకున్న ప్రభుత్వం రహదారుల నిర్మాణం కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తుంటే మంజూరైన నిధులను సక్రమంగా ఉపయోగించకుండా దుర్వినియోగం చేస్తున్నారు అధికారులు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు డివిజన్. అరకు నియోజకవర్గం.అనంతగిరి మండలం. అనంతగిరి గ్రామపంచాయతీ పరిధి అనంతగిరి. పాతకోట రేగం. తేనెపుట్టు. మొదలగు ఆరు గ్రామాలకు తారు రోడ్ల నిర్మాణం కోసం 11.కోట్ల 86 లక్షల రూపాయలు నిధులు గత వైఎస్ఆర్ ప్రభుత్వం. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మంజూరు చేశాయి. ఈ నిధులతో గ్రామాలకు తారు రోడ్ల నిర్మాణం చేపట్టి పూర్తి చేయవలసి ఉండగా పైన తెలిపిన గ్రామాలకు పూర్తిస్థాయిలో తారు రోడ్ల నిర్మాణం చేసినట్లు గూగుల్ మ్యాప్ లో స్పష్టంగా కనబడుతుంది గూగుల్ మ్యాప్ చూసిన అనంతరం స్థానిక విలేకరులు క్షేత్రస్థాయిలో గ్రామాలలో పర్యటించగా అద్వానంగా ఉన్న మట్టి రోడ్లు కనిపిస్తున్నాయి తప్ప మచ్చుకైన తార రోడ్డు కనిపించలేదు. తారు రోడ్ల నిర్మాణమే జరగనప్పుడు గూగుల్ మ్యాప్ లో రోడ్ల నిర్మాణం జరిగినట్లు మ్యాప్ఎలా చూపిస్తుందని స్థానిక గ్రామాల ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. స్థానిక మండల ఇంజనీరింగ్ అధికారులు ప్రజలను తప్పుదోవ పట్టించి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ జరగని పనులకు జరిగినట్లు భ్రమ కల్పిస్తున్నారని చెప్తున్నారు ఎన్నో ఏళ్లుగా రహదారులు లేక నరకయాతన పడుతున్నామని నా బాధ.మా గోడు సంబంధిత అధికారులకు తెలియపరిచిన ఉపయోగం లేకపోవడంతో రోడ్ల మీదకు వచ్చి ధర్నాలు.ర్యాలీలు కూడా చేశామని పాతకోట గ్రామస్తులు బుధవారం నాడు విలేకరులకు తెలిపారు. రహదారుల నిర్మాణాలకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారి ఎవరో కూడా నేటికీ తెలియదని అధికారి పర్యవేక్షణ మచ్చుకైనా లేదని తారు రోడ్ల నిర్మాణాలు పూర్తయినట్లు సమాచారం తెలిసి ఆచార్యానికి గురయ్యామని తెలిపారు. ఇదంతా చూస్తుంటే రహదారుల నిర్మాణాలలో పెద్ద అవినీతి జరిగి ఉంటుందని అందుకే రోడ్లుపూర్తి కాలేదని అనుమానాలు వ్యక్తం చేశారు. గూగుల్ మ్యాప్ లో నిర్మాణా లుపూర్తయినట్లు సమాచారం ఉన్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ను నేరుగా కలిసి ఫిర్యాదు చేస్తూ వివరాలు కోరుతామని గిరిజన ప్రజలు తెలిపారు.


# శ్రీకాకుళం రూరల్ మండలం ఒప్పంగి గ్రామంలో మన ఊరు మన జెండా



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** భారతీయ జనతా పార్టీ జనసంఘ్ నుండి నేటి వరకు 75 వసంతాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా శ్రీకాకుళం రూరల్ మండలం ఒప్పంగి గ్రామంలో "మన ఊరు - మన జెండా" కార్యక్రమం ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి చిట్టి తవుడు ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గొల్లంగి అసిరినాయుడు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా శ్రీకాకుళం జిల్లా బీజేపీ అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం హాజరై బీజేపీ నాయకులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు పైడి వేణుగోపాలం మండల అధ్యక్షుడు గొల్లంగి అసిరినాయుడు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై కాషాయ జెండాను ఎగురవేయడం మరియు గౌరవ ప్రధాని నరేంద్ర మోదీ గారి 'సుపరిపాలన' సందేశాన్ని ఇంటింటికీ చేరవేయడం అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామానికి వస్తున్నా నిధులు జెండాకు క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేస్తామని,దాని ద్వారా గ్రామానికి వస్తున్న నిధులు తెలుసుకోవొచ్చు అని అలాంటి సదుపాయం మన ఊరు మన జెండా ద్వారా కల్పిస్తున్నామని అన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఏకాత్మ మానవతావాదం మరియు అంత్యోదయ చిట్టచివరి వ్యక్తికి ఫలాలు అందడం సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు బైరి అప్పారావు పూర్వ నేషనల్ కౌన్సిల్ మెంబెర్ చల్లా వెంకటేశ్వరరావు పూర్వ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గారావు గాంధీ ,నరసన్నపేట నియోజకవర్గ బియల్ 1 ఇంచార్జ్ పోకతోట సింహాచలం ,పూర్వ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గోలివి కరుణాకర్ ,యువమోర్చ జిల్లా అధ్యక్షుడు ధన్నాన మదన్ మోహన్ ,ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు సూరిబాబు ,బీజేపీ సీనియర్ నాయకులు సెవ్వనా వెంకటేశ్వరరావు బాన్న సింహాచలం తదితరులు పాల్గున్నారు.

# పోలవరంప్రాజెక్టు రెండవదశ నిర్మాణానికి సన్నాహాలు!..

పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 !..
45.72మీటర్ల గరిష్ట కాంటూర్ పై వెబ్సైట్ లో అధికారికంగా వెల్లడి!..
భారీగా భూ సేకరణ చేయాలి!..
80 వేల ఎకరాలు సేకరించాలి!..
నిర్వాసిత కుటుంబాలు85,962!..
వీటన్నింటికీ రూ 28.561 కోట్లు అవసరం!..
ప్రాజెక్టు పూర్తయితే కుడి కాలువ క్రింద 3.29 లక్షల ఎకరాలకు సాగునీరు!..
ఎడమ కాలువ క్రింద 4 లక్షల ఎకరాలకు!..
10.13 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ!..
13 లక్షల ఎకరాల కృష్ణా ఆయకట్టు కూడా!..






194.6 టీఎంసీల నీటి నిల్వపై తొలిసారి పీపీఏ ప్రస్తావన



**వి.ఆర్.పురం,ఏప్రిల్(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పోలవరం ప్రాజెక్టు 45.72 మీటర్ల ఎత్తులో నిర్మాణం చేస్తారా?194.60 టి.ఎం.సి,ల నీటినిల్వ ఉందా?లేదా?అనే సందేహాలకు సి.డబ్ల్యు.సి,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తెరదించాయి.45.72 మీటర్ల గరిష్టకాంటూర్ లో పోలవరం ప్రాజెక్టు పూర్తిచేస్తామని, పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పి.పి.ఏ.) మొట్టమొదటి సారి అధికారికంగా స్పష్టత ఇచ్చింది. కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శి వి.ఎల్ కాంతారావు, గత మార్చి నెల 25 తేదీన పోలవరం ప్రాజెక్టును క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించాక,గరిష్ట నీటినిల్వ సామర్థ్యంతో ప్రాజెక్టు పూర్తి దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ఆయన పోలవరం ప్రాజెక్టు సందర్శనకు ముందు తొలి దశలో41.15 మీటర్లు ఎత్తులో 115టి.ఎం.సి.ల నిల్వకే ప్రాజెక్టును పరిమితంచేసే గణాంకాలు పి.పి.ఏ,వెబ్సైట్ లో కనిపించేవి.ఆయన సందర్శన తర్వాత పోలవరం, ప్రాజెక్టుచిత్రమే పూర్తిగామారిపోయింది. రెండవదశ45.72 మీటర్ల కాంటూర్ లో,నీటినిల్వకు అవసరమయ్యే కేంద్ర అటవీశాఖ,పర్యావరణ, అనుమతులు, స్టాఫ్ వర్కు ఆర్డర్ ఎత్తివేత వంటివాటిపై జలశక్తిశాఖ చర్యలు తీసుకుంటుందని,అధికారి స్వయంగావెల్లడించారని సమాచారం.భూసేకరణ సహాయ పునరావాస కార్యక్రమాలను కేంద్రమే చూసుకుంటుందని హామీ ఇచ్చారు.ఆక్రమంలోనే గరిష్ట మట్టం 45.72మీటర్ల కాంటూర్ లో నీటినిల్వ చేస్తునట్లుగా పి.పి.ఏ,తన వెబ్సైట్ లో పేర్కొంది. దరిమిలా పోలవరంప్రాజెక్టు మొదటిదశపనులు పూర్తి కానున్నందున రెండవదశ ఇప్పటి నుంచే సన్నద్ధమౌతున్నామన్న సంకేతాలు జలశక్తి శాఖ ఇచ్చినట్లుయిందని అధికార వర్గాలు అంటున్నాయి.

**వచ్చే సంత్సరం జూన్ కల్లా తొలిదశ పూర్తి!..**

పోలవరం ప్రాజెక్టు తొలిదశ పనులు వచ్చేసంత్సరం జూన్ నాటికి పూర్తిచేస్తామని జలవనరుల శాఖ ఎంతో కాంన్ఫెడెన్స్ గా చెపుతుంది.2454 మీటర్లు పొడవైన "ఎర్త్ కమ్ రాక్ పిల్"(ఈ.సి.ఆర్.ఎఫ్,)డ్యామ్ పనులు అప్పటికల్లా పూర్తి చేస్తామని,కాంట్రాక్టు సంస్థ చెప్పుకొచ్చింది.141435క్యూమెక్ ల(50 లక్షల క్యూసెక్ ల)గోదావరి జలాలను బయటకు వదిలే సామర్థ్యంతో 1118.40 మీటర్ల పొడవైన సీల్ఫ్ వెను ఇప్పటికే నిర్మించారు.181999 కీలో మీటర్ల పొడవునా ఎడమ ప్రధానకాల్వ ద్వారా పరివాహక ప్రాంతంలోని 4 లక్షల ఎకరాలకు వ్యవసాయానికి సాగునీరు అందుతుంది. 178.81 కిలోమీటర్ల కుడి ప్రధాన కాలువ ద్వారా3.2లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుంది. 45.72మీటర్ల(150 అడుగుల) ఎత్తులో 194.6 టి.ఎం.సి.ల చొప్పున రెండుదపాలుగా 389.2 టి.ఎం.సి,లను,నిల్వచేసుకునే వీలుంటుంది.ప్రాజెక్టు పూర్తయితే మొత్తంగా 10.13లక్షల ఎకరాల గోదావరి13 లక్షల ఎకరాల కృష్ణా బేషీన్ కు 80 టి.ఎం.సి.లు,23.44 టి.ఎం.సి.లు, పరిశ్రమలకు అందుతాయి.611 గ్రామాల్లోని 28.5 లక్షల మందకి త్రాగునీరు దక్కుతుంది.960 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది.

**భూసేకరణకు భారీ ఖర్చు!..**

రెండవదశ చేపడితే ప్రధాన కట్టడాల నిర్మాణాల్లోఎలాంటి మార్పు ఉండదు.కానీభూసేకరణ వ్యయం భారీగా పెరుగు తుంది.80 వేల ఎకరాల భూమి సేకరించాల్సివుంది. మొత్తం గా 8 రెవిన్యూ మండలాల్లో222 రెవిన్యూ గ్రామాలు ముంపున కు గురౌతాయి.85.962 నిర్వాసిత కుటుంబాల తరలింపు నకు భూసేకరణ సహాయ పునరావాసానికి,రూ 28.561.43 కోట్లు అవసరమౌతాయి.రెండు దశల్లోకలిపి మొత్తం నిర్వాసిత కుటుంబాలు 1.06.008 ఉంటాయని అంచనా.

## ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ కీలక సూచనలు

**విద్యార్థులకు వేసవి సెలవులపై ప్రత్యేక హెచ్చరికలు**



**ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల విద్యాశాఖ విద్యార్థులకు వేసవి సెలవుల సందర్భంగా ముఖ్య సూచనలు జారీ చేసింది. ఏప్రిల్ 24 నుండి జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండగా, పాఠశాలలు జూన్ 12న తిరిగి ప్రారంభం కానున్నట్లు తెలిపింది. సెలవులు ఆనందంగా గడపడంతో పాటు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించింది.

**నీటి ప్రమాదాలపై అప్రమత్తం**

వేసవి కాలంలో కాలువలు, చెరువులు, నదులు, సముద్ర తీర ప్రాంతాలకు పెద్దలు లేకుండా వెళ్లవద్దని హెచ్చరించింది. నీటి లోతు తెలియకుండా సరదా కోసం నీటిలో దిగరాదని తెలిపింది. ఎవరైనా మునుగుతున్న పరిస్థితి ఎదురైతే స్వయంగా రక్షించేందుకు ప్రయత్నించకుండా వెంటనే పెద్దలను పిలవాలని సూచించింది.

**ఎండ దెబ్బ నుండి జాగ్రత్త**

మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎండలో బయట తిరగవద్దని సూచించింది. దాహం వేయకపోయినా ఎక్కువగా నీరు తాగాలని, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తీసుకోవడం మంచిదని పేర్కొంది. బయటకు వెళ్లేటప్పుడు తలకు టోపీ లేదా రుమాలు ధరించాలని, కాటన్ దుస్తులు వాడాలని సూచించింది.

**సెలవులను సద్వినియోగం చేసుకోండి**

మొబైల్ ఫోన్లు, టీవీలు చూసే సమయాన్ని తగ్గించాలని సూచించింది. మంచి కథల పుస్తకాలు, నీతి కథలు చదవాలని, డ్రాయింగ్, పెయింటింగ్, ఆటలు లేదా కొత్త నైపుణ్యాలు నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించింది.విద్యార్థుల భద్రతే తమ సంతోషమని, అందరూ సురక్షితంగా వేసవి సెలవులు గడపాలని విద్యాశాఖ ఆకాంక్షించింది.

## ఇంటర్ సప్లిమెంటరీ ఫీజుల దోపిడి ని తక్షణమే అరికట్టాలి

**ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్**



**ఆళ్లగడ్డ ఎప్రిల్ = 22 ప్రజాజ్యోతి ఆళ్లగడ్డ:** ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల పేరుతో కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలు విద్యార్థుల ను బహిరంగంగా దోచుకుంటు కుంటుంనారని ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన నమోదు ఫీజు 600, ప్రతి సబ్జెక్టుకు 160 మాత్రమే ఉండగా, వాటిని పక్కన పెట్టి అధిక మొత్తాలు వసూలు చేయడం పూర్తిగా అక్రమమని స్పష్టం చేశారు. ఈ అక్రమాలను అరికట్టడంలో నంద్యాల జిల్లా ఆర్ ఐ ఓ పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటి వరకు ఫీజుల విషయంలో ఆర్ఐఓ ఎటువంటి పత్రికా ప్రకటన కూడా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలకు తలోగ్గి వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అదనంగా, వసూలు చేసిన ఫీజులకు సంబంధించి విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎటువంటి రసీదులు కూడా ఇవ్వడం లేదని పేర్కొన్నారు. ఇది పూర్తిగా అక్రమమని, వెంటనే ప్రత్యేక తనిఖీలు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు అదనంగా వసూలు చేసిన మొత్తాన్ని విద్యార్థులకు తిరిగి చెల్లింప జేయాలని డిమాండ్ చేశారు.

## జీవి కొండారెడ్డి ట్రస్టు ఆద్వర్యంలో చలివేంద్రం ఎర్పాట్లు




**కోవెలకుంట్ల ఎప్రిల్ = 22 ప్రజాజ్యోతి** కోయిలకుంట్ల గాంధీ సెంటర్లోని కామ్రేడ్ జీవి కొండారెడ్డి గారి స్మారక గ్రంథాలయం వద్ద ప్రజల దాహార్తి తీర్చుకొనుటకు ,,ఎండలు విపరీతంగా మండిపోతున్నందున కొంతమేరకైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటుందని కామ్రేడ్ జీవి కొండారెడ్డి గ్రంధాలయ ట్రస్టు ,,,మరియు, కోవెలకుంట్ల తాలూకా యువ సమాఖ్య ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగినది... ఈ కార్యక్రమానికి యువసమాఖ్య సభ్యులు,, గ్రంధాలయ పాఠకులు కామ్రేడ్ జీవి కొండారెడ్డి గారి అభిమానులు,, పాల్గొని ప్రారంభించ్చారు

## చిన్నారి కుటుంబానికి మానవతా సాయం అందజేసిన బిసి రాజారెడ్డి



**బనగానపల్లె ఎప్రిల్ = 22 ప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణం పంచమ పేటకు చెందిన చిన్నారి కుటుంబానికి బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి మానవతా సాయం కింద రూ.10 వేల నగదును అందజేశారు. పంచమ పేటకు చెందిన వెంకటేశ్వర్లు కుమార్తె తన్వశ్రీ (1) అనే చిన్నారి అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందింది. మానవతా సాయం గురించి తెలుసుకున్న చిన్నారి తండ్రి వెంకటేశ్వర్లు బిసి రాజారెడ్డి గారిని సంప్ర దించడంతో ఆయన మానవత సాయం కింద రూ. 10 వేల నగదు అందజేసి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## చలివేంద్రం ఎర్పాట్లు



**బనగానపల్లె( అవుకు) ప్రజాజ్యోతి ఎప్రిల్ = 22** అవుకు మండలం అవుకు గ్రామంలో రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అవుకు మండల టీడీపీ అధ్యక్షులు ఉగ్రసేనారెడ్డి గారి చేతులు మీదగా ప్రారం భించిన చలివేంద్రం.. ఈ కార్యక్రమంలో అవుకు మండల టీడీపీ కార్యకర్తలు మరియు కూటమి నాయకులు అవుకు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

## ఏపీ మోడల్ స్కూల్ మధ్యాహ్న భోజన ఏజెన్సీని తక్షణమే తొలగించాలి.



**నంద్యాల బేతంచర్ల ప్రజాజ్యోతి ఎప్రిల్ = 22** ఏపీ మోడల్ స్కూల్ నందు నాణ్యత లేకుండా ఇష్ట రాజ్యాంగ చేస్తున్న మధ్యాహ్న భోజన ఏజెన్సీ ని తక్షణమే తొలగించాలి విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి. బేతంచెర్ల మండల పరిధిలోని గోర్మానకొండ వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో మధ్యాహ్న భోజనం నిర్వహిస్తున్న వంట ఏజెన్సీ పై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకొని తక్షణమే తొలగించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు యాన్న ఉదయ్ కుమార్ మండల కార్యదర్శి ప్రదీప్ లు స్థానిక మండల విద్యాధికారి కార్యాలయం ముందు నిరసన తెలిపి అనంతరం మండల విద్యాధికారి 2 అబ్రహం గారికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేతంచెర్ల మండల పరిధిలోని గోర్మన్ కొండ వద్ద ఉన్న ఏపీ మోడల్ స్కూల్ లో మధ్యాహ్నం భోజన భోజనం నిర్వహిస్తున్న వంట ఏజెన్సీ పై తక్షణమే శాఖపరమైన చర్యలు తీసుకొని తక్షణమే తొలగించాలి విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకుండా వారి కడుపు కొడుతూ తమకు ఎవరు ఏమి చెప్పకూడదు మేము పెట్టింది తినాలి అని ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని అనేకసార్లు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం హెచ్చరించిన తీరు మార్చుకోకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి కడుపు మాడుస్తున్న వంట ఏజెన్సీ ని తక్షణమే తొలగించాలని కనీసం వచ్చే విద్యా సంవత్సరం నుండి అయిన విద్యార్థులకు తగిన పౌష్టిక ఆహారం అందించి విద్యార్థులకు న్యాయం చేయవలసినదిగా ఫిర్యాదు చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు ఖాదిర్, విష్ణు ,సుదర్శన్, మురళీకృష్ణ, సునీల్, అబ్దుల్లా, మురళి, మహేష్, చరణ్, మధు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు సిద్ధ మఠానికి కంబాల 10 లక్షల రూపాయలు భారీ విరాళం

**సిద్ధ మఠం ట్రస్ట్ ప్రతినిధి, ( రిటైర్డ్ డిఐజీ) ఘట్టమనేని శ్రీనివాసుకి చెక్ అందజేత**



**గోకవరం(ప్రజా జ్యోతి ప్రతినిధి) ఏప్రిల్ 22::** సనాతన ధర్మ పరిరక్షణ కోసం అలుపెరగని కృషి చేస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు తన ఉదారతను మరోసారి చాటుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా, ఏజెన్సీ ప్రాంతమైన. పాడేరులోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంమైన శ్రీశ్రీశ్రీ భగవాన్ శ్రీ దయానిధి మహర్షి సిద్ధ మఠం అభివృద్ధికి కంబాల శ్రీనివాసరావు 10 లక్షల రూపాయలు భారీ విరాళాన్ని అందించారు. సిద్ధ మఠం అభివృద్ధికి సహకారం అందించాలని, ట్రస్ట్ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని కోరారు. స్పందించిన ఆయన ట్రస్ట్ అభివృద్ధి 10 లక్షలు రూపాయల విరాళం ప్రకటించారు. మంగళవారం రాత్రి సిద్ధ మఠం ట్రస్ట్ ప్రతినిధి, (రిటైర్డ్ డిఐజీ) ఘట్టమనేని శ్రీనివాసుకి 10 లక్షలు రూపాయలు విరాళం చెక్ ను అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపేందుకు సిద్ధ మఠం వంటి సేవా కేంద్రాలు ఎంతో అవసరం అన్నారు. ఆధ్యాత్మిక, ధార్మిక విలువలను కాపాడటంలో మఠాలు చేస్తున్న కృషికి అండగా నిలవాలనే సంకల్పంతో, భగవాన్ శ్రీ దయానిధి మహర్షి ఆశీస్సులతో పాడేరు ప్రాంతంలో ధార్మిక కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని, ధర్మ పరిరక్షణ కోసం ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక, సామాజిక సేవా రంగాల్లో కంబాల శ్రీనివాసరావు చేస్తున్న ధార్మిక కార్యక్రమాలు హిందూ సమాజానికి ఎంతో స్ఫూర్తినిస్తున్నాయని, పలువురు మఠం ప్రతినిధులు కొనియాడారు.

# మానవతా సాయానికి శ్రీకారం

: బిసి రాజారెడ్డి

మా తల్లిదండ్రులు కీ.శే. బిసి గురెడ్డి కీ.శే బిసి లక్ష్మమ్మ గార్ల జ్ఞాపకార్థం -మానవతా సాయం'



**బనగానపల్లె ఎప్రిల్ = 22ంప్రజాజ్యోతి** బనగానపల్లె పట్టణంలో ఎవరైనా మరణిస్తే ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు రూ.10000 మానవతా సాయం మానవతా సాయం కోసం ఏడాదికి రూ.30 లక్షలు కేటాయింపు కుల మతాలు, రాజకీయాలకు అతీతంగా మానవతా సాయం మా కార్యాలయం నందు మానవత సాయం కోసం ఎవరైనా సంప్రదించవచ్చు : బిసి రాజారెడ్డి మరణ వార్త కుటుంబంలో ఎంత విషాదాన్ని పంపుతుందో మనందరికీ తెలిసిందే. ఆ విషాదం నిండిన కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు మానవత సాయం కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బిసి రాజారెడ్డి తెలిపారు. బనగానపల్లె పట్టణం ఎంఎస్ ఫంక్షన్ హాల్ నందు బిసి కుటుంబ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి మానవతా సాయం వివరాలను బిసి రాజారెడ్డి వెల్లడించారు. మా తల్లిదండ్రులు కీ.శే. బిసి గురెడ్డి, కీ.శే బిసి లక్ష్మమ్మ గార్ల జ్ఞాపకార్థం మానవతా సాయం పేరుతో బనగానపల్లె పట్టణంలో ఎవరైనా మృతి చెందితే కష్ట సమయంలో ఉన్న ఆ కుటుంబానికి అండగా ఉండేందుకు రూ.10000 నగదు అందజేస్తామన్నారు. తాను పుట్టింది, పెరిగింది, చదివింది అంతా బనగానపల్లె పట్టణంలోనే అన్నారు. తనను ఎంతగానో ఆదరించి, అభిమానించే బనగానపల్లె పట్టణ ప్రజలకు మంచి చేయాలనే సద్దుదేశంతో సేవా కార్యక్రమా లు చేయడం జరుగుతుందన్నారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ఈ మానవతా సాయం కార్యక్రమం ఉంటుందన్నారు. ముఖ్యంగా బనగానపల్లె పట్టణంలోని వారికి మాత్రమే ఈ మానవతా సాయం వర్తిస్తుందని తెలిపారు. పట్టణంలో ఎవరైనా మృతి చెందితే వారి కుటుంబ సభ్యులు లేదా రక్త సంబంధీకులు ఒకరు మా కార్యాలయం నందు సంప్రదిస్తే వారికి మానవత సాయం కింద రూ.10 వేల నగదును అందిస్తామన్నారు. మృతికి సంబంధించిన వారి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ తో పాటు పూర్తి వివరాలతో స్వతంత్రంగా ఎవరైనా సంప్రదించ వచ్చన్నారు. మృతి చెందిన వారి వయసుతో సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమాన్ని రాజకీయాలతో సంబంధం లేకుండా కష్ట సమయంలో ఉన్న ఎవరైనా సరే ఉదయం 10 గంటల తర్వాత తమ కార్యాలయం నందు స్వతంత్రంగా సంప్రదించవచ్చని లేదా తెలిసిన వారి ద్వారా అయినా సంప్రదిస్తే వారికి మానవత సాయం అందిస్తామన్నారు. కార్యక్రమంలో బిసి కుటుంబ అభిమానులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇతరులకు సహాయం చేయడం 'మానవత' ధ్యేయం





**మానవత వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి:**

**ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 22** అనాధలకు,, పేద విద్యార్థులకు సహాయం చేయడమే మానవత సేవా సంస్థ ధ్యేయం చేయమని మానవతా సేవ వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి అన్నారు, బుధవారం చెన్నూరు శ్రీ రామాలయం నుండి పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు, ఈ ర్యాలీలో స్కూలు విద్యార్థులు, మానవతా సభ్యులు, గ్రామస్తులు, పాల్గొని ప్రతి ఒక్కరూ శాంతి స్థాపన కోసం కృషి చేయాలని శాంతి మార్గంలో నడుచుకోవాలని శాంతి నిర్మాణ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి ని నినాదాలు చేశారు, అనంతరం మానవతా వ్యవస్థాపకులు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మనిషి తోటి మనిషి పై మానవత్వం చూపాలని అన్నారు శాంతి సమాజ నిర్మాణం నిర్మించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు. స్వార్థం పెరిగిపోతున్న నేటి సమాజంలో మానవత్వం చాలా మానవసేవ స్వచ్ఛంద సంస్థ ముందుకు సాగుతుంది అన్నారు, ఈ మానవతాసేవ ద్వారా అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం, బాడీ ఫ్రీజర్ ఉచితంగా అందజేయడం, శాంతి రధాలు, అంబులెన్సు అమ్ములు ఇలాంటి పలు రకాల సేవలందించడం జరుగుతుందని అన్నారు, అలాగే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేయడం, నేటి విద్యార్థులు ప్రోత్సహించి బహుమతులు అందజేయడం పర్యావరణ పరిరక్షణ తదితర కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అన్నారు, ఈ కార్యక్రమం హాజరైన చెన్నూరు సిఐ చాంద్ భాష మాట్లాడుతూ రక్తసంబంధీకుల రక్తసంబంధీకుల అంత్యక్రియలకు దూరంగా ఉంటున్న దూరంగా ఉంటున్న నేటి సమాజంలో తామున్నామని ముందుకొచ్చి అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు, పేదలకు, అనాధలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రతి ఒక్కరూ ద్వేషాలు, స్వార్థము వీడి శాంతితో మార్గంలో నడుచుకు

# డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి అందరూ భాగస్వాములు కావాలి

- యువతను మాదకద్రవ్యాల నుంచి కాపాడటం ప్రధాన లక్ష్యం
- డ్రగ్స్ సరఫరాదారులపై కఠిన చర్యలు తప్పవు
- పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్‌పై విస్తృత అవగాహన కార్యక్రమాలు
- నంద్యాల జిల్లాను గంజాయి రహితంగా మార్చడమే లక్ష్యం
- జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ



**నంద్యాల ఏప్రిల్ = 22 ప్రజాజ్యోతి** సమాజంలో గంజాయి, డ్రగ్స్ మరియు ఇతర వ్యసనాలు తీవ్రమైన సమస్యలని, వీటిని నిర్మూలించడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈగిల్ సెల్ ఉన్నతాధికారులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ జండా ఊపి ర్యాలీని ప్రారంభించడం జరిగింది. ఈ ర్యాలీ గవర్నమెంట్ హాస్పిటల్ నుండి నూనెపల్లె ఫ్లై ఓవర్ మీదుగా బయలుదేరి కలెక్టర్ కార్యాలయంలో గల పిజిఆర్ యస్ హాల్ వరకు కొనసాగింది. అనంతరం మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన సదస్సులో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలుగా మారకుండా కాపాడటం అత్యంత అవసరమన్నారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు మరియు సామాజిక దుష్ప్రభావాలపై విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లల ప్రవర్తనలో మార్పులను గమనిస్తూ, వారు చెడు అలవాట్లకు లోనుకాకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాజం మొత్తం కలిసి పనిచేసినప్పుడే డ్రగ్స్ సమస్యను నిర్మూలించగలమని ఆమె స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ గంజాయిపై జీరో టాలరెన్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరియు గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు గంజాయి విషయంలో "జీరో టాలరెన్స్" విధానాన్ని పాటించాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అధికారులు తెలిపారు. జిల్లా నుంచి గంజాయిని పూర్తిగా తుడిచిపెట్టడమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గంజాయి రవాణా లేదా విక్రయాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, అవసరమైతే పి.డి చట్టాన్ని కూడా ప్రయోగిస్తామని హెచ్చరించారు. జిల్లా సరిహద్దులు మరియు అనుమానిత ప్రాంతాల్లో నిఘా వ్యవస్థను బలోపేతం చేశామని, నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

**ప్రజల భాగస్వామ్యం**

డ్రగ్స్ వాడకం అనేది కేవలం వ్యక్తిగత సమస్య కాదని, ఇది మొత్తం సమాజంపై ప్రభావం చూపుతుందని అధికారులు హెచ్చరించారు. "మనకేం సంబంధం లేదు" అని వదిలేయడం వల్ల భవిష్యత్తులో అది అందరికీ సమస్యగా మారుతుందన్నారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. విద్యార్థులు మరియు యువత పెడదోవ పట్టకుండా, వ్యసనాలకు దూరంగా ఉండి తమ భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. పాఠశాలలు, కళాశాల యాజమాన్యాలు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ మాదకద్రవ్యాల రహిత క్యాంపస్‌లుగా తీర్చిదిద్దాలని కోరారు. గంజాయి మరియు డ్రగ్స్ సమాచారం అందించడానికి లేదా సహాయం కోరడానికి ప్రభుత్వం ప్రత్యేక టోల్-ఫ్రీ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది.

**హెల్ప్‌లైన్ నంబర్: 1972**

ఈ సందర్భంగా నంద్యాల సబ్ డివిజన్ ఎయస్ పి ఎం.జావళి ఐపియస్ మాట్లాడుతూ యువతను మాదకద్రవ్యాల బారి నుండి రక్షించడం మరియు జిల్లాలో డ్రగ్స్ రవాణా, విక్రయాలను అరికట్టడం.

**ప్రజల సహకారం:** మాదకద్రవ్యాల వినియోగం లేదా అమ్మకాల గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని ఆమె కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను అత్యంత రహస్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ "ఈగిల్ సెల్" నిరంతరం నిఘా ఉంచుతూ, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మరియు ఎస్పీ గారితో పాటు నంద్యాల సబ్ డివిజన్ ఎయస్ పి ఎం.జావళి ఐపియస్ ఈగల్ టీం అధికారులు, గురురాజా స్కూల్స్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు దస్తగిరి గారు, ప్రభుత్వ వైద్యులు, స్కూల్ మరియు కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినులకు బ్యూటీషియన్ కోర్సు నిర్వహించడం అభినందనీయం




**పాలకొల్లు. ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం. ఏప్రియల్ 22.** కళాశాల విద్యార్థినులకు నైపుణ్యం పెంపొందించుకొనేటందుకు బ్యూటీషియన్ కోర్సు నిర్వహించడం అభినందనీయమని యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ గవర్నర్ పెనుమాక రామోహన్ రావు అన్నారు. పాలకొల్లు యునైటెడ్ కాపు వనిత సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక డి యన్ అర్ మహిళా కళాశాల నందు విద్యార్థినులకు నిర్వహించిన 45 రోజుల బ్యూటీషియన్ కోర్సు తరగతుల చివరి రోజు సందర్భంగా డి యన్ అర్ మహిళా కళాశాల నందు బుధవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాల్గొన్న యునైటెడ్ కాపు సర్వీస్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ముచ్చర్ల సంజయ్ మాట్లాడుతూ విద్యార్థినులు ప్రతి రంగంలోనూ తమ నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ కావలి ఉమాదేవి మహిళలకు వచ్చే రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వ్యాధులపై అవగాహన కల్పించారు. హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్‌ను నివారించవచ్చని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ శోభారాణి మాట్లాడుతూ విద్యార్థినులు బ్యూటీషియన్ కోర్సు ఎంతో బాగా నేర్చుకున్నారన్నారు. వారికి శిక్షణ అందించిన మెంటర్ సింధుకి, క్లబ్ ప్రెసిడెంట్ కావలి మౌనికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా కావలి మౌని మాట్లాడుతూ, నేటి యువతులు ఎక్కువగా లెగ్గింగ్స్ వాడటం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొంటూ, వాటిపై అవగాహన కలిగేలా ప్రత్యేకంగా బ్యానర్లు విడుదల చేసినట్లు తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత, సరైన దుస్తుల ఎంపికపై జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రీజనల్ చైర్మన్ మంగిన అరుణ నిర్వాహకుల్ని అభినందిస్తూ, ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు మహిళల అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. బ్యూటీషియన్ కోర్స్‌ను నైపుణ్యంగా నేర్పించిన పోతుల సింధుని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యామన విజయ లక్ష్మి సిద్ధిరెడ్డి శైలజ, దేవరపు కాంచన, వర్ధినీడి సుజాత, ఇంటి కుసుమ తదితరులు పాల్గొన్నారు..

## ఎల్ఐసి పాలసీ ద్వారా ఒక పేద కుటుంబానికి ఆర్థిక భరోసా



శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం సీది పంచాయతీ చంద్రయ్యపేటలో ఇటీవల కాలంలో నల్ల వేణు అనే వ్యక్తి కొన్ని అవివార కారణాలవల్ల మరణించడం జరిగింది అతని కుటుంబం ఇబ్బందుల్లో పడగా తనకంటూ ఏ దారి లేని పరిస్థితుల్లో అనుకోకుండా ఎల్ఐసి పాలసీ నుంచి 3,50,000 ఎల్ఐసి సంస్థ నుంచి ఎల్ఐసి ఏజెంట్ గొల్లంగి మల్లేష్ ఏజెంట్ ద్వారా నల్ల వేణు భార్య అయినా తులసమ్మ వేణు తండ్రి అయిన సూర్యనారాయణకి చెక్కు ఇవ్వడం జరిగింది ఇప్పించడం జరిగింది అతనికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు ఈ సందర్భంగా వేణు భార్య తులసమ్మ మాట్లాడుతూ అసలు నా భర్త బ్రతికున్నప్పటినుంచి ఎల్ఐసి ఏజెంట్ గొల్లంగి మల్లేష్ వచ్చి మీ లైఫ్ కి మంచి ప్లాట్ఫారం మీ పిల్లలు భవిష్యత్తుకి మంచి దారి చూపే ఎల్ఐసి లో పాలసీ తీసుకోండి అని ఎన్నిసార్లు బ్రతిమారిన మా ఆయన పట్టించుకోలేదు ఒకసారి నేనే ఆలోచించి కట్టడం జరిగింది అనుకోకుండా ఈ సంఘటన జరగడం మా ఇద్దరు ఆడపిల్లలు ముసలి వాళ్ళతో రోడ్డున పడే స్థితి కి చేరుకున్నాము అనుకోకుండా ఎల్ఐసి కట్టడం ద్వారా క్లైమ్ చేసి మాకు మూడు లక్షల 50 వేలు చెక్కు రావడం చాలా సంతోషంగా ఉంది ఈ చెక్కును మా పిల్లల బంగారు భవిష్యత్తుకు ఉపయోగిస్తానని అలాగే నాతో ఎల్ఐసి కట్టించి ఇంతటి సహాయం చేసిన గొల్లంగి మల్లేష్ కి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమం లో ఉరి ప్రజలు తోటి పనివాళ్ళు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలే ముద్దు ప్రవేట్ పాఠశాలలు వద్దు.




**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండల కేంద్రంలో ఉన్న పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో "బడిబాట" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. "ఈచ్ వన్ క్యాచ్ వన్", "బడి మీద భరోసా మాది" అనే నినాదాలతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు ఏకమై పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల్లో లభిస్తున్న సౌకర్యాల గురించి అవగాహన కల్పించారు. పాఠశాలలో ఉచిత విద్యతో పాటు ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ టై, బెల్ట్, షూ, సాక్సులు, స్కూల్ బ్యాగ్, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి అనేక సదుపాయాలు అందిస్తున్నట్లు వివరించారు. ముఖ్యంగా ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నాణ్యమైన విద్య అందిస్తున్నామని తెలిపారు. "మీ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి" అనే సందేశంతో ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో పాత పట్నం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పైల బాబ్జి,టిడిపి టౌన్ అధ్యక్షుడు సైలాడ సతీష్, కళింగ వైశ్య కార్పోరేసన్ డైరెక్టర్ శాసనపూరి మధు, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ అక్కాంద్ర సన్యాసి,పాతపట్నం మేజర్ పంచాయితీ మాజీ సర్పంచ్ సిర్ల జోగారావు. తదితర నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గడేవాని పేటకు ఎంపీ చొరవతో ఎలక్ట్రికల్ పోల్స్ లైట్స్ వేయడం జరిగింది.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్.**ఎమ్మెల్యే మామిడి గోవిందా రావు , మరియు ఎంపీ కింజరాపు రాంమోహన్ నాయుడు చొరవతోఎం.పీ లాడ్స్ కింద ఎల్. ఎన్ పేట మండలం సుమంతపురం గ్రామ పంచాయతీ ఆవాస గ్రామం అయినా గాడేవాని పేట గ్రామంలో కూటమి నాయకుల ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ పోల్స్ మరియు లైట్స్ వేయించడం జరుగుతుంది.

## దొడియంలో ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ముందస్తు జాగ్రత్తలు

**జూనియర్ లైన్‌మన్ ఆనంద్ కుమార్ సేవలకు ప్రశంసలు**



**ఏప్రిల్ 22 మైలవరం (ప్రజా జ్యోతి న్యూస్)**మైలవరం మండలం దొడియం గ్రామంలోని కొత్త రూముల పరిసర ప్రాంతాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎండల తీవ్రత కారణంగా భూమిలో తేమ తగ్గిపోవడంతో ఎర్త్ వ్యవస్థలో సమస్య తలెత్తింది. దీంతో ఆ ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలోని సుమారు 50 ఇళ్లకు విద్యుత్ షాక్ ప్రమాదం ఏర్పడే పరిస్థితి నెలకొంది. ఈ విషయాన్ని గమనించిన దోడియం గ్రామ జూనియర్ లైన్‌మన్ ఆనంద్ కుమార్ వెంటనే స్పందించి సమీప ఇంటి నుండి వాటర్ పైప్ తీసుకొని ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ ప్రాంతానికి నీరు పట్టించారు. దీంతో ప్రమాదం తప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. అంతేకాక గ్రామంలోని ఇతర ప్రాంతాల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద కూడా ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరిగింది. ఎర్తింగ్ వ్యవస్థలను పరిశీలించి అవసరమైన చోట నీరు పట్టించడం, భద్రతా చర్యలు తీసుకోవడం ద్వారా గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. సమయస్ఫూర్తితో స్పందించి గ్రామ ప్రజల భద్రతకు కృషి చేసిన జూనియర్ లైన్‌మన్ ఆనంద్ కుమార్‌కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు.

## చాగలమర్రిలో టీడీపీ నాయకుడి ఘన నివాళి.........



**చాగలమర్రి , ఏప్రిల్ 22( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** చాగలమర్రి న్యూ ఎస్సి కాలనీకి చెందిన టిడిపి సానుభూతి పరుడు దేవరకొండ నడిపి వెంకటేశ్వర్లు (65) అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న నంద్యాల పార్లమెంటు బిసి సెల్ స్పోకెన్ పర్సన్ చల్లా నాగరాజు టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి గుత్తి నరసింహుడు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళ్ళరిపించిన వారిలో మైనార్టీ నాయకులు సయ్యద్ బషీర్, కాలనీ టిడిపి నాయకుడు వెంకటయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కసినేని ఓబులేసు, పీరయ్య, పెద్ద నరసింహుడు, చిన్న నరసింహుడు, రమణ, శీను, సురేంద్ర, చంద్రబాబు, అశోక్, మోహన్ కృష్ణ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు మానుకోవాలి

**ఆలూరు టీడీపీ నాయకుల ధ్వజం**





**ఆలూరు, ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి న్యూస్ –** ఆలూరు నియోజకవర్గంలోని నీటి సమస్యలపై ఎమ్మెల్యే విరుపాక్షి చేస్తున్న వ్యాఖ్యలు అర్థరహితమని, ఆయన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని ఆలూరు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. బుధవారం ఆలూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వైఖరిపై మండిపడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోయనగర్ ప్రాంతంలో నెలకొన్న నీటి సమస్యను ఆలూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ వైకుంఠం జ్యోతి ప్రత్యేక చొరవ తీసుకుని ఇప్పటికే పరిష్కరించారని నాయకులు గుర్తు చేశారు. క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారమై, ప్రజలు నీటి సౌకర్యాన్ని పొందుతుంటే.. ఎమ్మెల్యే మాత్రం ఇంకా సమస్య అలాగే ఉందంటూ అబద్ధపు ప్రచారాలు చేయడం హాస్యాస్పదంగా ఉందని వారు విమర్శించారు. ఈ సందర్భంగా నాయకులు కోయనగర్ ప్రాంతాన్ని స్వయంగా సందర్శించారు. అక్కడ ప్రజలతో మాట్లాడి, ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి కృషితో నీటి సరఫరా పునరుద్ధరించబడిన తీరును పరిశీలించారు. లబ్ధి పొందుతున్న ప్రజలే ఇందుకు సాక్ష్యమని వారు తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం నిజాలను కప్పిపుచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించడం ఎమ్మెల్యేకు తగదని. ఇప్పటికైనా అబద్ధపు ప్రచారాలు మానుకుని వాస్తవాలను తెలుసుకోవాలి టీడీపీ నాయకులు హితవు పలికారు. నిజాయితీగా పనిచేస్తున్న నాయకులపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని టీడీపీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల పురోగతి పై సమాలోచన



**నంద్యాల ఎప్రిల్ = 22 ప్రజాజ్యోతి** నంద్యాల జిల్లా కేంద్రం అన్నపూర్ణ హోటల్ నందు నంద్యాల జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షులు కాటసాని రాం భూపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాయలసీమ సాగునీటి ప్రాజెక్ట్ ల పురోగతి పై సమాలోచన కార్యక్రమం ముఖ్య అతిథిగా.పాల్గొన్న రాయలసీమ వైఎస్సార్సీపీ పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి పాల్గొన్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాజీ మంత్రులు బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి కాకాణి గోవర్ధన్ రెడ్డి సాకే శైలజానాథ్,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి జిల్లా మాజీ ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ చల్లా విఘ్నేశ్వర రెడ్డి నంద్యాల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు గుండం నాగేశ్వర్ రెడ్డి జిల్లా వైఎస్సార్సీపీ నాయకులు రాయలసీమ ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాన్ని ఎదుర్కోవడానికి వైఎస్సార్సీపీ పార్టీ సిద్ధంగాఉదంన్నారు రాయల సీమ ప్రాంత జీవనాడి గా పిలిచే సాగునీటి ప్రాజెక్ట్ ల పట్ల నిర్లక్ష్య వైఖరిని చూపిస్తున్న చంద్ర బాబు నాయుడు అన్నారు నిలిచిపోయిన పనులను పూర్తి చేసి వెంటనే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలి వారు కోరారూ వైఎస్సార్సీపీ హయంలో 80 శాతం పనులు పూర్తి చేశామం న్నారు కేవలం 20 శాతం పనులు పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వం వైఎస్సార్సీపీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం అని ఎచ్చరించ్చారు

## తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు విస్తృతంగా వివరించిన ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని...!!



**జి.కొండూరు :( ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం నందిగామ నియోజకవర్గం లోని కేతవీరునిపాడు బూత్ 71, అడివిరావులపాడు బూత్ 67, చెర్వుకొమ్ముపాలెం 58, 59, పెద్దవరం బూత్ 57 లలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అంకెం ఇందిరా ప్రియదర్శిని గారు పర్యటించి అక్కడి ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ మూల సిద్ధాంతాలను వివరించారు, అనంతరం మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడం కొరకు నిరంతరం పాటు పడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు గా చంద్రబాబు నాయుడు గారు పరిపాలన చేస్తున్నారు, రానున్న రోజుల్లో ఈ బూత్ లలో కార్యకర్తలు మరింత ఎక్కువ కష్టపడి పని చేసి పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో ఆయా బూత్ ల, గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడే..

**ఘనంగా పీజీ హెచ్ఎం కొప్పుల శ్రీనివాసరావు పదవీ విరమణ సన్మానం**





**ఎటపాక, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** ఉపాధ్యాయుడు సమాజానికి మార్గదర్శి అని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే గొప్ప శిల్పి అని ఎంఈఓ-2 సరియం రాజులు, వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వర రావు కొనియాడారు. బుధవారం ఎటపాక మండలం గౌరీదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏడాది కాలంగా పీజీ హెచ్ఎంగా సేవలందిస్తున్న ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు కొప్పుల వెంకట శ్రీనివాసరావు పదవీ విరమణ సన్మాన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ 42 ఏళ్ల సుదీర్ఘ సేవలో ఎటువంటి రిమార్క్ లేకుండా విధులు నిర్వహించి, నేటి యువ ఉపాధ్యాయులకు శ్రీనివాసరావు ఆదర్శంగా నిలిచారని ప్రశంసించారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. సన్మాన గ్రహీత శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనయ్యారు. తొమ్మిది పాఠశాలల్లో అంకితభావంతో పనిచేశానని, పదవీ విరమణ అనంతరం కూడా తన శేష జీవితాన్ని బోధనకే అంకితం చేస్తానని తెలిపారు. అనంతరం శ్రీనివాసరావు దంపతులను శాలువాలు, మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, స్థానిక ఎస్సీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ పవన్, పోస్ట్‌మాస్టర్ చిలుకూరి శ్రీనివాసరావు, నేనుసైతం సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి బుడిపిటి నాగార్జునతో పాటు చంద్రయ్య, సత్యనారాయణ శ్రీశైలం, రవినాయక్, శేఖర్, దారోగి, నాగేశ్వరరావు రాంబాబు, రమేష్, స్వరాజ్యలక్ష్మి, లక్ష్మీ, శ్రీనివాస్, దేవత్, అనిత, వెంకట లక్ష్మీ, దుర్గేశ్, లక్ష్మణ్, అర్జున్, సురేష్, ప్రవీణ్ కుమార్, కన్నయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలి

**డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ్ ఆదిల్.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)**రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నిరుద్యోగ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చి తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే మస్తాన్ షరీఫ ఆదిల్,డిమాండ్ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు నారా లోకేష్ గారు పాదయాత్ర సందర్భంగా ఊరు ఊరు తిరుగుతూ యువతీ యువకులకు అనేక హామీలు ఇచ్చి ఎన్నికలు అయిపోయిన తర్వాత ఇచ్చినటువంటి హామీలను మరిచారని గుర్తు చేశారు అధికారంలోకొస్తే ప్రతి ఏటా ఖాళీ ఉన్నా వివిధ శాఖలలో ఖాళీలను భర్తీ చేస్తామని జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తాం అని నిరుద్యోగుల ఉద్యోగులు వచ్చేంతవరకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని అలా అనేక హామీ ఇవ్వడం జరిగింది అన్నారు, రాష్ట్రంలో అన్ని శాఖల వివిధ పోస్టు ఖాళీగా ఉన్నాయని వాటిని ఎప్పుడు భర్తీ చేస్తారని వారు రాష్ట్ర ప్రభుత్వం నీ డిమాండ్ చేశారు, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలను తక్షణమే అమలు చేయాలని లేకపోతే డివైఎఫ్ బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రూరల్ అధ్యక్షులు మడమాల ఓబుల్ రెడ్డి పట్టణ సహాయ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరివెళ్ల మండల కేంద్రంలో గల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఎస్‌సి కాలనీ లో 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.



**ఆళ్లగడ్డ (సిరివెళ్ల)ప్రజాజ్యోతి ఎప్రిల్= 22** పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొని,కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు తేజోవతమ్మ అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు మహమ్మద్ హుస్సేన్, వెంకట ప్రసాద్, వెంకట సుబ్బమ్మ, రవి కుమార్ హాజరయ్యారు.కార్యక్రమం ప్రారంభంలో విద్యార్థులు స్వాగత గీతాన్ని ఆల పించి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు ఆశీర్వచనాలు అందిస్తూ, భవిష్యత్తులో ఉన్నత విద్యాభ్యాసంలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను పంచుకుంటూ, గురువుల పట్ల కృతజ్ఞతాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.చివరగా విద్యార్థులకు జ్ఞాపికలు అందజేసి కార్యక్రమాన్ని ముగించారు.

## రాయణపేటలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం

**రామాలయం నిర్మించి 11 ఏళ్లు పూర్తి**
**భక్తిశ్రద్ధలతో అన్నసమారాధన కార్యక్రమం**
**అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు**



**ఎటపాక, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా, చింతూరు డివిజన్ పరిధిలోని ఎటపాక మండలం రాయణపేట పంచాయతీలో బుధవారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ రామాలయం 11 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాలయం కేంద్రంగా వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు సీతారాముల కళ్యాణాన్ని జరిపించారు. ఈ పవిత్ర వేడుకను వీక్షించేందుకు గ్రామస్తులతో పాటు పరిసర ప్రాంతాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కళ్యాణం అనంతరం భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేశారు. వేడుక ముగిసిన తర్వాత భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం జరిగింది. భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి పునీతులయ్యారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ చింతూరు డివిజన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాసరావు, ఎటపాక మండల మహిళా కన్వీనర్ గంధం జయమ్మ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వీరితో పాటు సీతాపురం రామాలయ అర్చకులు ఏసుపాక వెంకటేశ్వర్లు మరియు వారి సతీమణి పద్మ, కాంపాటి చిన్న వెంకన్న తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ఈ వేడుకను దిగ్విజయం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూలులో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పట్టణంలోని నెల్లూరు రోడ్డులో ఉన్న ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం నాడు గ్రాడ్యుయేషన్ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫాతిమా స్కూల్స్ కరస్పాండెంట్ సంబటూరు సురేష్ ఫాదర్ లక్కినేని ఆరోగ్య రాజ్ హాజరయ్యారు. ప్రమోషన్ తో పై క్లాసులకు వెళ్లే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ డాన్స్ మాస్టర్ బాబు ఆధ్వర్యంలో చిన్నారులచే నృత్య ప్రదర్శన చేయించారు. కార్యక్రమాన్ని వినూత్న పద్ధతిలో నిర్వహించిన హెడ్ మిసెస్ జ్యోతిష ఉపాధ్యాయులు. విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమాలను ఆసక్తిగా తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు. ఈ కార్యక్రమంలో ఫాతిమా ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఉపాధ్యాయులు అండ్ సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవ్ నగర్ గెట్ ఆటో స్టాండ్ సమావేశం

**నూతన కమిటీ ఎన్నిక.ఏఐటియుసి రాష్ట్ర మహాసభల్లో పాల్గొనాలని పిలుపు**




**నంద్యాల ఎప్రిల్ = 22 ప్రజాజ్యోతి** తిరుపతిలో జరగబోయే ఏఐటియుసినంద్యాల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు డి.శ్రీనివాసులు, ధనుంజయ్, డిప్యూటీ కార్యదర్శి భూమని శ్రీనివాసులు నంద్యాల పట్టణంలోని సంజీవ నగర్ గేట్ ఆటో స్టాండ్ సమావేశం ఏర్పాటు చేసి, నూతన కమిటీ ఎన్నిక చేసి, తిరుపతిలో 26 నుండి 28 వరకు జరగబోయే ఏఐటియుసి18 వ రాష్ట్ర మహాసభలో పాల్గొనాలని, మే డే ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన ఏఐటియుసి నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి.శ్రీనివాసులు ధనుంజయ్, డిప్యూటీ కార్యదర్శి భూమాణి శ్రీనివాసులు

నూతన కమిటీ:-అధ్యక్షులు:-దానం
ఉపాధ్యక్షులు:-1.నాగార్జున
2.జయరాం
కార్యదరి:-బాషా
సహాయ కార్యదర్శులు:-1.రంగయ్య
2.మున్నా
కోశాధికారి:-రవి
గౌరవధ్యక్షులు:-భూమని శ్రీనివాసు ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు పాల్గోన్నారు

## భీమునిపాడు గ్రామం నందు టిబి ముక్త భారత్ అభయన్ కార్యక్రమం

**కోవెలకుంట్ల ఎప్రిల్ = 22 ప్రజాజ్యోతి** కోవెలకుంట్ల మండలంలోని బీమునిపాడు గ్రామంలో టిబి ముక్త భారత్ అభయన్ కార్యక్రమం నిర్వహించారు ఇందులో బాగంగా 14 సంవత్సరాలు వయసు పైబడిన వారందరికి గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు 100 మంధికి పైగా ఎక్స్-రే తియడం జరిగింధి ఈ కార్యక్రమం యోక్కా ముక్య ఉద్దేషం టిబి లక్షణాలను ముంధుగా గుర్తించటం ప్రజలకు టిబి పట్ల అవగాహన కల్పించటం మరియు టిబి మంధు జాగ్రత గురించి అవగహన కలిగించటం గ్రామలంన్ని టిబి రహిత గ్రామాలు గా మార్చట్టం ఈ కార్యక్రమం ఉధేశం నంద్యాల జిల్లా ఉప వైద్య ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ శారదా భాయ్ ముఖ్య అథిదిగా పాల్గోన్నారు జరిగిన కార్యక్రమంలో డోర్నిపాడు మండలం వైద్య అధికారి డాక్టర్ రుహుల్లకాన గారి అద్వర్యములో ఈ కార్యక్రమం నిర్వాహించ్చారు ఈ కార్యక్రమం లో పాల్గోన్నా వారుడోర్నిపాడు ప్రదమిక ఆరోగ్య కేంద్రం సిబంధి ఎస్.రవి కుమార్ సి.హెచ్.ఓ ఎన్.భాగ్యలక్ష్మి పి.హెచ్.ఎన్ ఎన్.సాయి కృప ఎం.పి.హెచ్.ఎస్ ఎక్స్ రే సిబంధి రవి



ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సిబ్బంధి కె. వెంకట భార్గవ సి.హెచ్.ఓ బి. నారాయణమ్మ ఎ.ఎన్.ఎం మరియూ ఆశా వర్కర్లు కార్యకర్తలు పాల్గోన్నారు

# అక్షర సేద్యానికి అలుపెరగని వీడ్కోలు!

### 42 ఏళ్ల విద్యా యజ్ఞం పూర్తి చేసిన హెచ్ఎం శ్రీనివాసరావు

### భద్రాద్రి రామయ్య ఆశీస్సులతో విశ్రాంత జీవనం సుఖమయం కావాలి: వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

### 42 ఏళ్ల సేవలు విద్యా రంగానికి అమూల్యం: ఎంఈఓ సరియం రాజులు



**ఎటపాక, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గౌరీదేవిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొప్పుల శ్రీనివాసరావు బుధవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో గ్రామస్తులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు కలిసి ఆయనకు ఘనంగా వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) సరియం రాజులు మాట్లాడుతూ శ్రీనివాసరావు మాస్టారు 42 ఏళ్ల పాటు విద్యా వ్యవస్థకు అందించిన సేవలు అమూల్యమని కొనియాడారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ అనేక మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆదర్శ ఉపాధ్యాయుడని ప్రశంసించారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ భద్రాచలం సీతారామచంద్ర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. గౌరీదేవిపేట ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాసరావు దంపతులను సన్మాన పత్రం, జ్ఞాపికలతో గౌరవించి శాలువాలు, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ వీడ్కోలు సభలో నెల్లిపాక, సీతాపురం, నందిగామ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొని ఆయనతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు అనిత, మాజీ సర్పంచ్ ఉలవల శివ కనకరాజు, ఉపసర్పంచ్ మడకం నరసింహారావు, పోస్టుమాస్టర్ చిలుకూరు శ్రీనివాసరావు, బుడిపిటి నాగార్జున (నేనుసైతం సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి), ఆకుల నాగేంద్రరావు, ముక్కెర భద్రరావు, మల్లెల సాయిరాం, మల్లెల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, విద్యార్థులు హాజరై శ్రీనివాసరావు మాస్టారుకు కృతజ్ఞతలు తెలుపుతూ హృదయపూర్వక వీడ్కోలు పలికారు.

## దివ్యాంగుల సమస్యల పైన ఎంపీ బైరెడ్డి శబరి గారికి వినతి పత్రం ఇచ్చిన డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ

**నంద్యాల, ఏప్రిల్,22, ప్రజాజ్యోతి** దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఆధ్వర్యంలో స్థానిక బొమ్మల సత్రంలో ఉన్న ఎంపీ కార్యాలయంలో ఎంపీ శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరి గారికి వినతిపత్రం అందించడం జరిగినది. ఈ సందర్భంగా డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ వ్యవస్థాపక అధ్యక్షులు డిపి మస్తాన్ వలి మాట్లాడుతూ..... దివ్యాంగులకు గత సంవత్సరంలో జూన్ 26 తేదీన టౌన్ హాల్లో అలింకో సంస్థ వారు దివ్యాంగులకు కావలసిన సహాయ పరికరాల ఎంపిక శిబిరం నిర్వహించడం జరిగిందని, గత సంవత్సరం అక్టోబర్ నెలలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని వృద్ధులకు వీల్ చైర్స్, చేతి కర్రలు, వాకర్స్,బెల్టులు ఇవ్వడం జరిగిందని దివ్యాంగులకు ఇంతవరకు కూడా బ్యాటరీ ట్రై సైకిల్స్ ఇవ్వలేదని దివ్యాంగులు చాలా ఇబ్బందులు పడుతున్నారని తొందరగా బ్యాటరీ ట్రై సైకిల్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే ఆన్లైన్లో అప్లై చేసుకున్న దివ్యాంగులకు ప్రభుత్వం ఇస్తున్న మూడు చక్రాల స్కూటర్లు త్వరగా ఇప్పించాలని, తదితర దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు స్పందించిన ఎం పి శ్రీమతి డాక్టర్ బైరెడ్డి శబరి దివ్యాంగుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఏపీ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్ సభ్యులు నబి రసూల్, పాణ్యం మండల వికలాంగుల అధ్యక్షులు రవీంద్ర నాయక్,




రవికుమార్, అబ్దుల్లా, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన గురుపూజా మహోత్సవాలు ప్రారంభం

### 23వ తేది గురువారం నుండి 28వ తేది మంగళవారం వరకు

### 8వ తరం 12వ మఠాధిపతులు శ్రీ వీరధర్మజ వెంకటాద్రిస్వాముల ఆధ్వర్యంలో ఆరాధనోత్సవాలు

**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి ఏప్రిల్ 22** భూత, భవిష్యత్తు, వర్తమాన కాలజ్ఞాన రచనలతో జనులను జాగృతి పరిచిన జగద్గురు శ్రీ వీర బ్రహ్మేంద్రస్వామి సన్నిధిలో రేపటి నుండి ఆరాధన గురుపూజా మహోత్సవాలను 8వతరం 12వ మఠాధిపతులు శ్రీ వీరధర్మజ వేంకటాద్రిస్వాముల ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగా 6రోజుల పాటు నిర్వహించనున్నట్లు మఠం మేనేజర్ ఈశ్వరాచారి, భవిష్యత్తు మేనేజర్ పి.పి.యన్. ప్రసాద్ లు పేర్కొన్నారు. ఈనెల 23వ తేది నుండి 28వ తేదీ వరకు మఠం నందు నిర్వహించనున్నారు.దుష్ట శిక్షణ శిష్ట సంరక్షణార్థం జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వాముల వారు శ్రీ ప్రకృతాంబ, పరిపూర్ణాచార్యులను విశ్వకర్మ పుణ్య దంపతులకు సరస్వతీ నదితీరంలో కీలకనామ సంవత్సర కార్తీక శుద్ధ ద్వాదశి క్రీస్తు శకం 1608లో జన్మించారు. అత్రిముని ఆశ్ర మంలో శిశువుగా పెరిగారు. కర్ణాటకలోని పాపాగ్ని మఠాధిపతులు శ్రీ యనమదల వీరబోజాయాచార్య, వీర పాప మాంబా పుణ్య దంపతులకు దత్త పుత్రులుగా బాల్యం గడిపారు. తదుపరి బనగానపల్లెలోని గరిమి రెడ్డి అచ్చమ్మ, వెంకటరెడ్డి దంప తుల ఇంట గోపాలనం చేశారు. అక్కడే ఉన్న రవ్వలకొండలో సాంద్రసింధు వేదమైన కాలజ్ఞానం రచించారు. యాగంటి గృహల్లో తపస్సు చేశారు. అనంతరం అచ్చమ్మ దంపతులకు బ్రహ్మోప దేశం గావించి ఆ దంపతులు నిర్మించి ఇచ్చిన నేలమఠంలో అన్నాజయ్య అను బ్రాహ్మణునకు కాలజ్ఞా నం బోధించారు. జగద్గురు వీరబ్రహ్మేంద్రస్వామి శిల్పికరించిన వీరభద్ర స్వామి శిలా విగ్రహాన్ని అల్లాడుపల్లెలో ప్రతిష్ఠించారు. అనంతరం కందిమల్లాయపల్లెలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని పెద్దకొమర్ల శివకోటయ్యాచార్య పుత్రిక గోవిందమాం బను వివాహం చేసుకున్నారు. వీరికి 5 పుత్రులను 1పుత్రికను సంతానంగా పొందారు. అనంతరం వేదాంత తత్వ ప్రచారం గావించారు. మహమ్మదీయ తెగకు చెందిన సిద్దయ్యను శిష్యుడుగా స్వీకరించారు. సిద్ధవటం కడప, కర్నూలు, బనగాన పల్లె, నవాబుల మన్ననలు స్వీకరిస్తూ హిందూ మహమ్మదీయ సఖ్యతను చేకూర్చడం జరిగింది. మనిషి శరీరంలో దేవతలను చూడాలని భార్యను ఖండించిన హరిజనుడగు కక్కయ్యకు జ్ఞానోపదేశం గావించి అతని భార్య ముత్తమ్మకుమరలా జీవం పోశారు. అలాగే సిద్ధవటం నవాబుచే గ్రహించిన ఏడెకరాల ఎకరాల చిల్లర స్థలంలో మఠం నిర్మించుకున్నారు. తన పుత్రిక వీరనారాయణమ్మను ఆమె పౌత్ర పరంపరయే అనువంశిక ముగా మఠాధిపత్యం వహిస్తుందని ఆశీర్వదించారు. కలియు గంలో పాప భారమాదికమైనప్పుడు తాను వీరభోగ వసంత రాయులుగా జన్మించి ధర్మ సంస్థాపనం గావిస్తానన్నారు. క్రీ॥ శ॥ 1608లో జన్మించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి పూర్ణాయుష్యం బహి: ప్రపంచంలో 85 సంవత్సరాల గడిపి క్రీ ॥శ ॥ 1693 సంవత్సరానికి సరియగు శ్రీముఖనామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమినాడు సజీవ సమాధి నిష్ట వహించారు. అప్పటినుండి నేడు శ్రీ పరాభవనామ సంవత్సర వైశాఖ శుద్ధ దశమి ఆదివారం 26వ తేదీ జరుగు ఆరాధన గురు పూజ మహోత్సవ కార్యక్రమాలకు భక్తులెల్లరు విచ్చేసి ఉత్సవము లలో పాల్గొని స్వాముల వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని మఠం యాజమాన్యం పేర్కొంటు న్నారు. 23 గురువారం ప్రారంభమైన ఆరాధన ఉత్సవాల్లో రాత్రి 7గంట లకు శేష వాహనోత్సవం, రాత్రి 8 గంటలకు హరికథా కాలక్షేపం. 24 శుక్రవారం ఉదయం 10 గంటలకు ఉత్సవము, రాత్రి 8 గంటలకు హరికథ కాలక్షేపం, 10 గంటలకు గజవాహనోస్తవం, 25 శనివారం ఉదయం 10 గంటలకు ఉత్సవం, రాత్రి 10 గంటలకు నరనంది ఉత్సవం, తదుపరి హరికథా కాలక్షేపం ఉంటుందన్నారు. 26వ తేదీ వైశాఖ శుద్ధదశమి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు దీక్షా బంధనాలంకారోత్సవం అనంతరం జగద్గురు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సజీవ సమాధి నిష్ట వహించిన పవిత్ర సుదినం. అనంతరం రాత్రి 10 గంటలకు హరికథ కాలక్షేపం, 11 గంటలకు నరనంది ఉత్సవం. 27వ తేదీ సోమవారం ఉదయం 10గంటలకు ఉత్సవం, సాయంత్రం 4 గంటలకు బ్రహ్మరథోత్సవం, రాత్రి 7 గంటలకు గజవాహనోత్సవం, కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యాజమాన్యం పేర్కొన్నారు. 28వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు ఉత్సవం, మధ్యాహ్నం 12 గంటలకు మహా ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. ఆరు రోజుల పాటు నిర్వహించనున్న బ్రహ్మంగారి ఆరాధన గురుపూజా మహోత్సవాలు దృష్టిలో పెట్టుకొని భక్తులు దర్శనం చేసుకోవడానికి ప్రత్యేక ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఇనుప భార్యకేడ్లతో క్యూ లైన్ సిద్ధం చేశారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అన్నదానం మంచినీటి సౌకర్యం అడుగడుగున





ఏర్పాటు చేస్తున్నట్లు వారన్నారు. మఠం ప్రాంగణమంతా విద్యుత్ దీపాలంకరణలతో, దేదీప్యమాన ముగా సంతరించుకుంది. మఠం మాఢ వీధుల్లో చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ప్రస్తుతమున్న అధిక ఉష్ణోగ్రత దృష్టిలో పెట్టుకుని భక్తులకు అన్ని సామాజిక వర్గాల భక్తులకు వారి అన్నదాన సత్రాల నందు భోజనాలు ఏర్పాటు చేశారు నూతన మఠాధిపతిగా బాధ్యతలు చేపట్టిన శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వామి ఆధ్వర్యంలో మొదటిసారి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వారన్నారు. కాబోయే నూతన మేనేజర్ పిపిఎన్ ప్రసాద్ పర్యవేక్షణలో పకడ్బందీగా ఆరాధన ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు. మఠం మేనేజర్ ఈశ్వరాచారి త్వరలో పదవి విరమణ కానున్నట్లు వారికి ఇది చివరి ఆరాధన కావడంతో భవిష్యత్తు మేనేజర్ తో కలిసి భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తున్నారు. ఈ ఉత్సవాలల్లో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్పీ ఆధ్వర్యంలో మైదుకూరు డిఎస్పి, సిఐ ల పర్యవేక్షణలో మఠం ఎస్సై శివప్రసాద్ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయనున్న ట్లు వారు తెలిపారు. ఆరాధన ఉత్సవాలలో స్థానిక ఎంపీడీవో రామచంద్రారెడ్డి, తహసిల్దారు పంచాయతీ కార్యదర్శులు, విద్యుత్ శాఖ ఏఈ రవిశంకర్ ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించనున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఉత్సవాలలో పాల్గొననున్నారు.

## విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల నిత్యం ప్రమాదాలు

**విద్యుత్ ఏ.ఈ ని సస్పెండ్ చేయాలి:**
**సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్**



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి ఏప్రిల్ 22** విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని వెంటనే విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏ.ఈ ని వెంటనే సస్పెండ్ చేసి ప్రమాదంలో గాయపడిన బాలుడికి మెరుగైన చికిత్స అందించాలని సీపీఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని వీరబ్రహ్మేంద్ర నగర్ లో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అభంశుభం తెలియని బాలుడు ప్రమాదానికి గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాడని వారు అన్నారు. గతంలో తోట్లపల్లి వద్ద విద్యుత్ ప్రమాదానికి గురై విద్యార్థి మరణించిన ఘటన మరువకముందే బాలుడు పొలం వద్ద ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ యొక్క కంచె ప్రమాదవశాత్తు తగిలి బాలుడు తీవ్రంగా గాయపడ్డారని వారు తెలిపారు. బాలుడిని హాస్పటిల్ కు తరలించగా చేయి తొలగించాల్సి వస్తుందని చెప్పడం ఆందోళనకరం అని వారి తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు ప్రమాదాల బారిన పడుతున్న అధికారులలో చలనం లేదని వారు అన్నారు. ప్రమాదంలో గాయపడిన విద్యార్థికి పూర్తి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారు డిమాండ్ చేశారు. విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యుత్ శాఖ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు జారకుండా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు గండి గురయ్య, అజయ్, నరసింహులు పాల్గొన్నారు.

## వైభవం... మార్లమడికి గ్రామదేవత సుంకలమ్మ దేవి కుంభోత్సవం

**భక్తిశ్రద్ధలతో గ్రామదేవర కార్యక్రమం**



**హోళగుంద, ఏప్రిల్ 22,ప్రజా జ్యోతి న్యూస్ –**మండల పరిధిలోని మార్లమడికి గ్రామంలో వెలిసిన సుంకులమ్మ దేవి దేవర ఉత్సవాలను గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా మంగళవారం తెల్లవారుజామున మేటి కుంబొత్సవ కార్యక్రమం లక్ష్మి తిరుమలరాజు, పార్వతమ్మ,వన్నురప్ప నివాసం నుండి ప్రారంభమై గ్రామ పురవీధుల గుండా మేళతాళాలతో కుంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించి సుంకులమ్మ దేవాలయం నందు గ్రామ ప్రజలు నైవేద్యాలను సమర్పించి తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని దేవర కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వసూరు తిప్పన్న,నరసప్ప తనయుడు బజ్జన్న,లింగ హనుమంతప్ప, మునెప్ప ఈరన్న ఆచారి,ఎం గోపాల్,నారాయణప్ప. కె నల్లారెడ్డి బసప్ప, ఈశ్వరప్ప నాగయ్య శేట్టి,బి. హనుమయ్య మల్లప్ప,దొడ్డమనే చిట్టెప్ప,పోస్ట్ మాస్టర్ కె. హనుమంతప్ప పక్కిరప్ప,యాటే మేస్త్రి హనుమంతప్ప యగిటి నారాయణప్ప.చిన్న హనుమంతప్ప.

## నియోజకవర్గ సమస్యల పై గళమెత్తిన ఎమ్మెల్యే ఎంజిఆర్.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** విద్యుత్, సాగునీరు,హౌసింగ్ అంశాలపై అధికారులను ప్రశ్నించిన ఎమ్మెల్యే ఎంజీఆర్.ఉద్దానం- పార్క్, మొదలగు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరిన ఎమ్మెల్యే ఎంజీఆర్ శ్రీకాకుళం జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంలో పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు పలు కీలక సమస్యలను లేవనెత్తి అధికారులను ప్రశ్నించారు. మెలియాపుట్టి కి ఐటిడిఏ కేంద్రం ఏర్పాటు అయ్యే లోగా మెలియాపుట్టి,పలాస మండలాల్లో గిరిజనులు అధికంగా ఉన్నందున సీతంపేట కు వెళ్లేందుకు ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే కోరారు హౌసింగ్ విభాగం పై మాట్లాడుతూ,2014-2019 మధ్య కాలంలో ఎన్టీఆర్ గృహాల పెండింగ్ చెల్లింపులపై స్పష్టత ఇవ్వాలని కోరారు.యం. యస్ యం ఇ పార్క్ పరిస్థితిపై వివరణ ఇవ్వాలని కోరుతూ, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా పరిశ్రమల అభివృద్ధి వేగవంతం చేయాలని సూచించారు.మొదటగా - డి డబ్ల్యు యం ఎతో మాట్లాడిన ఎమ్మెల్యే ఎన్ ఆర్ జి ఎస్ డి -28 మాడ్యూల్ ఎప్పుడు అందుబాటులోకి వస్తుందో స్పష్టత ఇవ్వాలని కోరారు. అలాగే, వర్క్ అప్‌లోడ్‌లు భారీగా పెండింగ్‌లో ఉండటానికి ప్రధాన కారణం సిబ్బంది కొరత అని,5 మండలాలకు కేవలం ముగ్గురు ఉద్యోగులు మాత్రమే ఉండటంతో బిల్లుల అప్లోడ్ ఆలస్యమవుతోందని తెలిపారు. ఆర్డబ్ల్యూఎస్ ఎస్ అంశాల్లో భాగంగా, 1200 కోట్లలో పాతపట్నం నియోజకవర్గానికి కేటాయించిన 150 కోట్ల జె జె ఎం గ్రాంట్‌ను త్వరగా టెండర్ కి పిలిచి త్వరితగతిన పనులు పూర్తి చేసి రానున్న వేసవి దృష్టిలో పెట్టుకొని త్రాగునీటి సమస్య కి పరిష్కారాన్ని కోరారు .ఉద్దానం- పథకం పై మాట్లాడుతూ,ఐదు మండలాల్లో మెలియాపుట్టి మండలంలో మాత్రమే వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఉందని, జె జె ఎం కింద 74 గ్రామాలకు ఇంటింటికి కొళాయి కనెక్షన్లు కల్పించినప్పటికీ, ఉద్దానం- కింద ఒక్క పంచాయతీకి కూడా పూర్తి స్థాయి నీటి సౌకర్యం అందలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.ఏపీ ఈ పి డిసి యల్, ఏపీ ట్రాన్స్కో అంశాల్లో, కొత్తూరు మండలానికి 132/33 ఖ౦ సబ్‌స్టేషన్ అవసరం ఉందని, ప్రస్తుతం 5 మండలాలకు ఒకే సబ్‌స్టేషన్ ఉండటం వల్ల లో వోల్టేజ్ సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రత్యామ్నాయం లేకుండా పోతుందని,అలాగే యల్ యన్ పేట మండలానికి ప్రత్యేక సెక్షన్ లేకపోవడాన్ని ప్రస్తావించారు. ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కారాలు చూపాలని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు.

# ఈ ఆప్షన్లు మీకోసం!..

**మీఆప్షన్లును పై అధికారుల దృష్టికి తీసుకువెళ్తాము!..**
**ఆర్"అండ్"ఆర్ కాలనీల్లో గృహనిర్మాణానికి ఆప్షన్‌ల ఎంపిక!..**
**తహసీల్దార్ సరస్వతి!..**

**వి.ఆర్.పురం,ఏప్రిల్22(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ఈ ఆప్షన్లు మీకోసం మేనని రామవరం ఏ.విగూడెం, శబరిరావిగూడెం చొప్పల్లి, చింతరేగుపల్లి,గుండుగూడెం మరియు రాజుపేటలో గ్రామసభలు పోలవరం ప్రాజెక్టు ప్రభావంతో నిర్వాసితులైన గిరిజనేతర కుటుంబాలకు పునరావాసం (ఆర్ "అండ్" ఆర్) కింద గృహనిర్మాణం కల్పించే ప్రక్రియ వేగవంతం అవుతోందని ఈ నేపథ్యంలో రామవరం ఏ.వి,గూడెం శబరిరావిగూడెం గ్రామాలతో పాటు చొప్పల్లి, చింతరేగుపల్లి,గుండుగూడెం మరియు రాజుపేట కాలనీల లో బుధవారం గ్రామ సభలు నిర్వహించామని తహసీల్దార్ సరస్వతి,స్పష్టంచేశారు.బుధవారం ఈ సందర్భంగా తహసీల్దార్ సరస్వతీ,మాట్లాడుతూ,ఈ సమావేశాలకు నిర్వాసిత కుటుంబాలు పెద్దఎత్తున హాజరయ్యాయని వివరించారు.గ్రామసభల్లో గృహనిర్మాణానికి సంబంధించిన1, 2, 3,ఆప్షన్‌లపై అధికారులుచేసిన వివరణలకు లబ్ధిదారులు ఆసక్తిగా స్పందించారని సూచించారు.ప్రతి ఆప్షన్‌లో కల్పించే సౌకర్యాలు, నిర్మాణవిధానం,ప్రభుత్వ మార్గదర్శకాలు,లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలపై సమగ్రంగా వివరించామన్నారు. తమ కుటుంబ అవసరాలు,ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని సరైన ఎంపిక చేసుకోవాలని అధికారులు సూచించారు. ఇళ్ల నిర్మాణానికి సంబంధించి అందుబాటులోఉన్న ఎంపికలను స్పష్టంగావివరించి, లబ్ధిదారుల నుంచి సంబంధిత దరఖాస్తు ఫారంలను సేకరించారు. ఈసందర్భంగా పలువురు నిర్వాసితులు తమసమస్యలు, సందేహాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి వివరణలు పొందారని తెలిపారు.కొన్నిచోట్ల మౌలిక సదుపాయాలపై కూడా ప్రజలు సూచనలు చేయగా, వాటిని పరిగణలోకి తీసుకుంటామని అధికారులు హామీఇచ్చారు. ప్రభుత్వం నిర్ణయించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పునరావాస కాలనీల్లో ఇళ్ల నిర్మాణం పారదర్శకంగా, వేగవంతంగా పూర్తిచేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు,గ్రామపెద్దలు, ప్రజాప్రతినిధులు నిర్వాసిత కుటుంబాలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# మైలవరంలో మధ్యాహ్న భోజన పథకం ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే వసంత..!!

**జి.కొండూరు :( ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత మైలవరం దేవుని చెరువులో ఎంపీపీ పాఠశాలను స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు బుధవారం మధ్యాహ్నం ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగానే మాట్లాడుతూ. .రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, రుచి శుచితో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని మైలవరం ఎమ్మెల్యే వసంత తెలిపారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. స్థానిక నేతలకు సమాచారం లేకుండా లోనికి ఎవ్వరినీ రానీయకుండా నేరుగా భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లారు. ప్రతిరోజూ భోజనం ఎలా ఉంటుందని విద్యార్థులను ప్రశ్నించారు. వారానికి ఎన్నిసార్లు గుడ్లు పెడుతున్నారని, చిక్కీలు రోజూ ఇస్తున్నారా..? అని అడిగారు. దీనికి విద్యార్థులు సమాధానం ఇస్తూ ప్రతిరోజు భోజనం బాగుంటుందని, వారానికి ఐదుసార్లు గుడ్లు ఇస్తున్నారని, చిక్కీలు ప్రతిరోజు పెడుతున్నారని సమాధానం ఇచ్చారు.నిజం చెబుతున్నారా..? లేదా ఊరికే భోజనం బాగుంటుందని చెబుతున్నారా..? అని మరోసారి ప్రశ్నించగా, నిజమే చెబుతున్నామని చిన్నారులు ముక్తకంఠంతో చెప్పారు.





విద్యార్థులతో మమేకమై వారితో మాట్లాడి కుశల ప్రశ్నలు వేశారు. వారి కుటుంబ నేపథ్యంతో పాటు తల్లిదండ్రులు ఏం పనులు చేస్తున్నారు..? అందరూ బాగానే ఉంటున్నారా..? అని ప్రశ్నించారు.ఇద్దరు బాలికలు తండ్రి ఆదరణ లేకుండా దూరంగా ఉంటున్న వైనాన్ని గుర్తించి వారి వివరాలు నోట్ చేసుకోవాలని వ్యక్తిగత సిబ్బందిని ఆదేశించారు. వారికి చేయూతనివ్వాలని నిర్ణయించారు. మైలవరం దేవుని చెరువులో మొత్తం సిమెంట్ రోడ్లు నిర్మించారని ఓ విద్యార్థి ఎమ్మెల్యే కి చెప్పి కృతజ్ఞతలు తెలిపాడు. ఇతనికి సామాజిక స్పృహ బాగుందని, భవిష్యత్తులో నాయకునిగా ఎదుగుతాడని పేర్కొన్నారు.విద్యార్థుల హాజరు పట్టీని పరిశీలించారు. 25 శాతం మంది విద్యార్థులు హాజరు కాలేదన్న విషయాన్ని గుర్తించి ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. ప్రస్తుతం పరీక్షలు జరుగుతున్నందున విద్యార్థుల హాజరు శాతం తక్కువగా ఉందని ఉపాధ్యాయులు సమాధానం ఇచ్చారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. నమోదు చేసిన వివరాలు ప్రకారం గుడ్లు, బియ్యం, చిక్కీల నిల్వలు ఖచ్చితంగా ఉన్నాయి. మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వ లక్ష్యాల మేరకు అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని ఎమ్మెల్యే కృష్ణప్రసాదు ఆదేశించారు.అనుకుంటే సాధించలేనిది ఏది లేదని, చిన్నారులు కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

# దుర్గంధపు వాసనతో వస్తున్నా మున్సిపల్ త్రాగునీరు

**కడుపు నొప్పి, విరోచనాలు తో వృద్ధులు, పిల్లలు నరకయాతన**
**స్పందించని మున్సిపల్ అధికారులు**
**మున్సిపల్ అధికారుల రా........ వృద్ధుల, పిల్లల ఆరోగ్యాన్ని కాపాడండి: సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు వీరభద్ర స్వామి డిమాండ్**



**గుంతకల్లు ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణంలో మున్సిపాలిటీ వారు ప్రజలకు వదులుతున్న త్రాగునీరు గత 20 రోజుల నుంచి దుర్గంధపు వాసనతో వస్తున్నా మున్సిపల్ అధికారులు స్పందించడం లేదని, ఈ దుర్గంధపువాసన త్రాగునీరు నుంచి మున్సిపల్ అధికారుల రా........ వృద్ధుల, పిల్లల, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడండి అని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు వీరభద్ర స్వామి మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వీరభద్ర స్వామి మాట్లాడుతూ గుంతకల్లు మున్సిపల్ పాత రిజర్వాయర్ నుండి పట్టణ ప్రజలకు త్రాగడానికి కుళాయిల ద్వారా మున్సిపాలిటీ వారు వదులు తున్నటు వంటి త్రాగునీరు పాత రిజర్వాయర్లలో చాపలు చనిపోయి, నీరు ఇంకిపోయి, మట్టి నీరుతో గత 20 రోజుల నుంచి పట్టణ ప్రజలకు దుర్గంధపు వాసన తో నీరొస్తున్నాయి. ఇలాంటి నీటితో వేలాది మంది ఫిల్టర్ వాటర్ కొనలేని పేద ప్రజలు, ఈ నీటితోనే ఇంటిలో వంట లు చేసుకుంటున్నారు, త్రాగుతున్నారు. దుర్గంతప్పు వాసన నీరు తో వంట చేయడం వల్ల, ఆహారాన్ని తిని వృద్ధులు, పిల్లలు అనారోగ్యం పాలవుతున్నా రు. అదేవిధంగా ఈ నీరు త్రాగడం ద్వారా కూడా వృద్ధులకు, పిల్లలకు కడుపు నొప్పి, విరోచనాలు తో నరకయాతన అనుభవిస్తు న్నారు. ఎందుకు కడుపునొప్పి విరోచనాలు వస్తున్నాయో అర్థం కాకుండా ప్రజలు ఉన్నారని,. మరి మున్సిపల్ అధికారులు ఈ నీరుని తాగగలరా ? వెంటనే దుర్గంధపు వాసన తొలగించి, స్వచ్ఛమైన నీరు ను అందివ్వ కపోతే పట్టణ సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు వీరభద్ర స్వామి మున్సిపల్ అధికారులను డిమాండ్ చేయడం జరిగింది.

# కొండపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి

**మైలవరం ఎమ్మెల్యే వసంత...!!**



**జి.కొండూరు :( ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**కొండపల్లిలో పర్యాటక రంగ అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు వెల్లడించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో పర్యాటకశాఖ, పురావస్తు శాఖ అధికారులతో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు బుధవారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కొండపల్లి ఖిల్లా అభివృద్ధికి, కిలా పైకి పర్యాటకులను ఆకర్షించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి సమగ్రంగా చర్చించారు. ప్రస్తుతం ఖిల్లా పైకి మెట్ల నడక మార్గం, పశ్చిమ ఇబ్రహీంపట్నం వైపు నుంచి రోడ్డు మార్గాలు ఉన్నాయి. కొండపల్లి ఖిల్లా పైకి రోప్ వే మార్గాన్ని కూడా నిర్మించాలన్నారు. అలాగే ఖిల్లాపై లేజర్ షోతో పునః ప్రారంభించాలన్నారు. పర్యాటక శాఖ టూరిజం కార్పొరేషన్ (ఏపీటీడీసీ) ద్వారా ఖిల్లాకు రవాణా సౌకర్యాలు కల్పించాలని అన్నారు. కొండపల్లి బొమ్మలు, కృష్ణ గోదావరి నదిలో నదుల అనుసంధానం పవిత్ర సంగమం, కొండపల్లి కోట వైభవం, వీటన్నింటి గురించి వివరిస్తూ ప్రత్యేక టూరిజం ప్యాకేజీలను విస్తృతంగా ప్రచారం చేసి పర్యాటకులను ఆకర్షించాలన్నారు. పర్యాటక రంగ అభివృద్ధితో ఈ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. కొండపల్లి కూడా ఇప్పటికే అమరావతిలో భాగమైనందున రాజధానికి వచ్చే విదేశీ పర్యాటకులు కూడా కొండపల్లి కోట, ఖిల్లా, బొమ్మలతో పాటు మన ప్రాంతాన్ని సందర్శిస్తారన్నారు. అంతేకాకుండా సాహస యాత్రకు, పర్వతాల అధిరోహణకు, ట్రెక్కింగ్, ర్యాప్లింగ్ కూడా కొండపల్లి ఖిల్లా అనువుగా ఉన్నందున యువత ఈ ప్రాంతాన్ని ఎంచుకుంటారని అన్నారు.కొండపల్లిని పర్యాటకం పరంగా సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలు అన్నీ సద్వినియోగం పరుచుకుంటామన్నారు. ఈ విషయంపై తగు ప్రతిపాదనలు రూపొందించి మంత్రి దుర్గేష్ తో పాటు, రేపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు గారు వెల్లడించారు.

## హెల్మెట్ తప్పనిసరి శిరోరక్ష -- ప్రాణ రక్ష తో ప్రాణాల కాపాడే దిశగా పోలీసులు



**బాపట్ల ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**రోడ్ ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను కాపాడేందుకు బాపట్ల జిల్లా పోలీసులు చేపట్టిన శిరోరక్ష ప్రాణ రక్ష కార్యక్రమం సానుకూల ఫలితాలను ఇస్తోంది. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు స్టువార్టుపురం చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఐ భాగ్యరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న వాహనదారులను ఆపి, దాని ప్రాముఖ్యతను వివరించడంతో పాటు సమీపంలోనే హెల్మెట్ కొనుగోలు చేసి వెంటనే ధరించేటట్లు ప్రోత్సహించారు. ఈ చర్యకు స్పందించిన 32 మంది వాహనదారులు అక్కడికక్కడే హెల్మెట్లు కొనుగోలు చేసి ధరించి సురక్షితంగా తమ ప్రయాణాన్ని కొనసాగించారు.ఈ సందర్భంగా ప్రజలు కూడా పోలీసుల చర్యలను అభినందిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాల వల్ల హెల్మెట్ ధరించే అలవాటు పెరుగుతుందని తెలిపారు. ప్రాణ రక్షణలో హెల్మెట్ కీలకమని గుర్తించి, ఇకపై తప్పనిసరిగా ఉపయోగిస్తామని పేర్కొన్నారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు పోలీసులు తీసుకుంటున్న చర్యలు ఫలితాన్నిస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ప్రకృతి వ్యవసాయం ఆరోగ్య హితం..


**ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ...**
**మండల వ్యవసాయ శాఖ అధికారి జిలాన్ భాష**



**హాలహర్వి ఏప్రిల్ 22, ప్రజా జ్యోతి న్యూస్:-** హాలహర్వి మండల వ్యవసాయ కార్యాలయం లో బుధవారం మండల వ్యవసాయ శాఖ అధికారి జిలాన్ భాష ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ శాఖ సిబ్బందికి ( ఎన్ ఎఫ్ ఎఫ్ యం టి ) విద్యాసాగర్ రెండో రోజు ప్రకృతి వ్యవసాయం ఆరోగ్యహితం, ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు."హాఫ్ మూన్ మోడల్" లేదా హాఫ్-మూన్ ఆకారపు గుంతలు అనేది పొడి నేలలు మరియు వర్షాధార ప్రాంతాలలో నీటి సంరక్షణ, భూమి పునరుద్ధరణ కోసం రూపొందించిన ఒక వినూత్న వ్యవసాయ పద్ధతి.హాఫ్ మూన్ మోడల్ ముఖ్య ప్రయోజనాలు నీటి నిల్వ ఈ పద్ధతిలో నేలపై అరచంద్రాకారం లో గుంతలు లేదా బండ్లను తవ్వుతారు. ఇవి వర్షపు నీటిని పట్టుకుని నేలలోకి ఇంకేలా చేస్తాయి.వ్యవసాయంలో చీడపీడల నివారణకు రసాయనాలకు బదులుగా ఆవు మూత్రం, పేడ, మరియు వావిలి, వేప, కానుగ వంటి ఘాటైన వాసన కలిగిన ఆకులతో (దశపర్ణి) కషాయాలు తయారు చేసే విధానము వివరించారు. ఈ కషాయాలు పంటకు పోషణనిస్తూనే, పురుగులను సమర్థవంతంగా నియంత్రిస్తాయి అని తెలిపారు.వరి సాగులో కూలీల కొరతను అధిగమించడానికి మరియు పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవడానికి డ్రమ్ సీడర్ విధానం అత్యంత ప్రభావవంతమైనది. డ్రమ్ సీడర్ తయారీ మరియు దాని ద్వారా సాగు విధానం వివరించారు ఈ కార్యక్రమంలో ఎఇఓ శ్రీకాంత్ ,గ్రామ వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత

**ఆలూరు ఎమ్మెల్యే బి. విరూపాక్షి**
**గూళ్యంలో మారబీరప్ప తాత ఉత్సవాల్లో పాల్గొన్ని**
**బైపీసీ టాపర్ పల్లవికి ఘన సన్మానం**



**హాలహర్వి ఏప్రిల్ 22 ప్రజాజ్యోతి న్యూస్:-** ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని కలిగి ఉండాలని, ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆలూరు ఎమ్మెల్యే బి. విరూపాక్షి పేర్కొన్నారు. ముందుగా గాదిలింగేశ్వర స్వామిని దర్శించుకుని అనంతరం బుధవారం మండల పరిధిలోని గూళ్యం గ్రామంలో వెలసిన శ్రీ మారబీరప్ప తాత బ్రహ్మోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.మట్టిలో మాణిక్యం పల్లవికి అభినందనలు కోగలతోట సిద్ధి లింగప్ప, పార్వతి దంపతుల కుమార్తె కే. పల్లవి ఇంటికి ఎమ్మెల్యే వెళ్లారు. ఇంటర్మీడియట్ (బై.పి.సి) ఫలితాల్లో 1000 కి 983 మార్కులు సాధించి తిరుపతి పద్మావతి ఉమెన్ కాలేజీ టాపర్‌గా నిలిచిన పల్లవిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించి, శాలువాతో సన్మానించారు. నీలాంటి ఆఫీసర్లు సివిల్స్ ప్రిపేర్ ఐఏఎస్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలు చదువులో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.మగవారితో సమానంగా ఆడపిల్లలు అన్ని రంగాల్లో ఎదగాలని, పల్లవి విజయం గ్రామానికి గర్వకారణమని కొనియాడారు.అలాగే పెళ్లి వేడుకలో అదే గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చిన్న గాదిలింగ కుమార్తె వివాహ వేడుకకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే గిరి, మండల కన్వీనర్ రామరెడ్డి, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, హొళగుంద జడ్పీటీసీ శేషప్ప, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు గడ్డం రామకృష్ణ, జిల్లా ఎస్సీ కార్యదర్శి యల్లప్ప, మండల కార్యదర్శి గోపాల్ కృష్ణ, నిట్రవట్టి ఎంపీటీసీ గోపాల్, నాయకులు వీరేశప్ప, బజారప్ప, బసవరాజు, సిద్ద లింగప్ప, దిబ్బ లింగ, జయరాం, లింగప్ప,శేకర్ అన్న తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధికి అధిక ప్రాధాన్యత రాష్ట్ర మంత్రి నిమ్మల

**పోదూరు మండలం రావిపాడు వద్దిపర్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**అడుగడుగున ప్లెక్సీలు అధిక జనసాంద్రతతో పండుగ వాతావరణం**

**మంత్రి నిమ్మల రామానాయుడు కు నాయకుల ఘన స్వాగతం**

**మహిళలు పూలు హారతులతో నీరాజనం**



**పోదూరు, ( ప్రజా జ్యోతి ), – ఏప్రిల్ –22 :** రాష్ట్రంలో ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పోదూరు మండలం రావిపాడులో రూ.13 లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు, వద్దిపరులో రూ 5 లక్షలతో కాలువ రేవు నిర్మాణం, రూ 43 59 లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన నాయకులు అధికారులతో కలిసి భూమి పూజ చేశారు. మహిళలు హారతి పూలతో అడుగడుగునా నీరజనాల పలికారు. నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల్లో ఆయనకు పూలమాలు పుష్ప గుజ్జాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. ఫ్లెక్సీలు అధిక జన సమీకరణతో వద్దిపర్రు రావుపాడు గ్రామాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని జగన్మోహన్ రెడ్డి అప్పుల ఊబిలో నెట్టారన్నారు. ప్రజల అండదండలు ఆశీర్వాదాలతో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళుగా అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు అన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఇరిగేషన్ శాఖకు మంత్రి బాధ్యతలను అప్పగించి దీర్ఘకాలికంగా రైతులే ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పెద్ద ఎత్తున నిధులు అందించడం శుభ పరిణామం అన్నారు. లాభసాటి వ్యవసాయానికి రైతులు పండించిన పంట ఉత్పత్తులను విక్రయించేందుకు అవసరమైన రవాణా సౌలభ్యానికి, సాగు చేసేందుకు కాలు గట్ల వెంబడి రహదారులు పటిష్టంగా ఉండాలని ఉద్దేశంతో నియోజవర్గంలో పెద్ద ఎత్తున ఇరిగేషన్ శాఖ నుండి రైతుల అభ్యర్థన మేరకు నిధులు కేటాయించడం రైతులకు ఎంతో ఉపకారంగా ఉందని తనకు సంతోషాన్ని కలిగించింది అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఇప్పుడు అధికారం చేపట్టిన అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ముందుచూపుగా అభివృద్ధి సంక్షేమాన్ని పేదలకు అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఎస్ సుమంగళి, పాలకొల్లు ఏ ఎం సి చైర్మన్ దాసరి రత్నరాజు టిడిపి మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేష్ రాజు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శీలం శ్రీనివాసరావు, డీసీ చైర్మన్లు పెన్మెత్స రామభద్ర రాజు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి శారద, వద్దిపర్రు టిడిపి ఇన్చార్జ్ కుక్కల సత్యనారాయణ,మాజీ సర్పంచులు వడ్లపాటి రాజేంద్రప్రసాద్, కుక్కల దుర్గారావు, టిడిపి గ్రామ కార్యదర్శి వడ్లపాటి రంగ, ఉపాధ్యక్షుడు కడిమి రాంబాబు, గ్రామ టిడిపి నాయకులు తిరుమల దుర్గాప్రసాద్ మల్లుల గిరీష్, కడలి వెంకటేశ్వరరావు (చిన్ని), నీటి సంఘం అధ్యక్షులు శీలం కుమార్ స్వామి, బిజెపి నాయకులు గెద్దటి చినరాజు, టిడిపి నాయకులు యల్లమెల్లి వెంకట్రావు, తహసీల్దార్ సయ్యద్ మౌలాన ఫాజిల్, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించిన మాక్ పాలిసెట్ 2026 ప్రవేశ పరీక్షకు అపూర్వ స్పందన



**రాయచోటి ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** రాయచోటి పట్టణంలోని శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం నాడు మాక్ పాలిసెట్--2026 ప్రవేశ పరీక్షకు అపూర్వ స్పందన లభించింది. ఈ పరీక్షకు రాయచోటి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లి, చిన్నమండెం మరియు సుండుపల్లె ప్రాంతాల నుండి మొత్తం 354 మంది విద్యార్థిని, విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదలతో ముందుకు సాగుతూ మొదటి సంవత్సరంనుంచే సరైన ప్రణాళికతో చదువును కొనసాగించాలని సూచించారు. అకడమిక్ అంశాలతో పాటు శాస్త్ర, సాంకేతిక రంగంలో జరుగుతున్న మార్పులను గమనిస్తూ తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు.మాక్ పరీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ, ఇవి విద్యార్థులకు సమయ నిర్వహణ, ఆత్మవిశ్వాసం పెంపుకు దోహదపడతాయని చెప్పారు. అసలైన పరీక్ష వాతావరణాన్ని అనుభవించడానికి, ప్రశ్నల నమూనా అర్థం చేసుకోవడానికి మరియు తమ సన్నద్ధత స్థాయిని అంచనా వేసుకోవడానికి మాక్ పరీక్షలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ బలాలు, బలహీనతలను గుర్తించి అవసరమైన అంశాలపై మరింత దృష్టి పెట్టేందుకు ఇవి సహాయపడతాయని వివరించారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ మాట్లాడుతూ పాలిటెక్నిక్ విద్య యొక్క ప్రాధాన్యతను వివరించారు. శాస్త్ర, సాంకేతిక రంగం భవిష్యత్తును నిర్ణయిస్తుందని, పాలిటెక్నిక్ కోర్సులను ఎంపిక చేసుకున్న విద్యార్థులకు విస్తృతమైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.కళాశాలలో పాలిటెక్నిక్ విభాగంలో కంప్యూటర్ సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఉ మిషన్ లెర్నింగ్ (ఏ ఐ యం ల్), ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్ మరియు సివిల్ కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పాలిసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వ ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం ఉంటుందని, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.అదేవిధంగా కళాశాలలో డిజిటల్ లైబ్రరీతో పాటు అర్థమెటిక్, రీజనింగ్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు పాలిసెట్‌కు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లు, సోషల్ మీడియా వంటి వాటికి దూరంగా ఉంటూ క్రమశిక్షణతో తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు పాలిటెక్నిక్ అడ్మిషన్ మరియు కోర్సులకు సంబంధించిన తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మాక్ పాలిసెట్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆకర్షణీయమైన బహుమతులు మరియు జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కే. చంద్రశేఖర్, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఈ.రాధాకృష్ణ సమన్వయం చేశారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. సుబాహన్, మేనేజ్మెంట్ విభాగాధిపతి డాక్టర్ కె. ఇంతియాజ్, ఏఐఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ ఏ. నరేష్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగాధిపతి మరియు పాలిటెక్నిక్ ఇంచార్జ్ వి. ప్రతాప్ రావు, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి పి. శ్రావణ్ కుమార్, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి యం సౌజన్య, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఏ. కరుణాకర్, బేసిక్ సైన్స్ అండ్ హిమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర అధ్యాపకులు, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సముద్ర తీరంలో సాహసాల సందడి సూర్యలంక పర్యాటకులకు కొత్త ఆకర్షణ

**పర్యాటకులకు కొత్త ఆకర్షణలు... భద్రత, పర్యావరణానికి ప్రాధాన్యం**

**జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ**



**బాపట్ల ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పర్యాటక రంగానికి కొత్త ఊపిరి పోసే విధంగా సూర్యలంక బీచ్‌లో అడ్వెంచర్ టూరిజం స్పోర్ట్స్ ప్రారంభానికి అనుమతులు లభించాయి. సి.ఆర్.జెడ్ మరియు పర్యావరణ నిబంధనలు పాటిస్తూ ఈ కార్యక్రమానికి అనుమతులు రావడం జిల్లా చరిత్రలోనే తొలిసారి అని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు.సూర్యలంక బీచ్‌లో అడ్వెంచర్ స్పోర్ట్స్‌ను వారంలోనే ప్రారంభించనున్నట్లు ప్రకటించిన కలెక్టర్, పర్యాటక శాఖ జారీ చేసిన జి.ఓ నెం.50 ప్రకారం పూర్తి విధివిధానాలతో ఈ ప్రాజెక్ట్ అమలవుతుందని వివరించారు. రాష్ట్ర స్థాయి కమిటీ నుంచి ఎన్‌ఓసి లభించగా, సేఫ్టీ ఆడిట్ అనంతరం తుది అనుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ అమలుకు అవసరమైన భూమి కేటాయింపుతో పాటు పర్యవేక్షణ కోసం 13 మంది అధికారులతో జిల్లా టూరిజం కౌన్సిల్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అడ్వెంచర్ స్పోర్ట్స్ నిర్వహణలో భాగంగా ఇప్పటికే ఐదుగురు ఆపరేటర్లు ముందుకు వచ్చారని, చీరాల, రామాపురంలో ఏర్పాట్లు పూర్తయ్యాయని, మిగిలిన వారు సూర్యలంక బీచ్‌లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నారని వెల్లడించారు. మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేవలం 200 మీటర్ల పరిధిలోనే కార్యకలాపాలు ఉంటాయని స్పష్టం చేశారు.పర్యాటకుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ లైఫ్ జాకెట్లు తప్పనిసరి చేయడం, రిస్క్యూ టీమ్స్ ఏర్పాటు, ప్రాథమిక వైద్య శిబిరం ఏర్పాటు వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే మాదకద్రవ్యాల వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా జూన్ 1 నుంచి సూర్యలంక, వాడరేవు బీచ్‌ల వద్ద పూర్తిగా ప్లాస్టిక్ నిషేధం అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ప్రత్యామ్నాయంగా జనపనార సంచులను అందుబాటులోకి తీసుకువస్తూ మహిళా సంఘాలకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. బీచ్‌ల వద్ద సచివాలయ సిబ్బందిని సూపర్‌వైజర్లుగా నియమించి పర్యాటకుల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్యారలి కెనాల్ వద్ద హౌస్ బోట్స్‌కు అనుమతులు వచ్చిన వెంటనే బోటింగ్ ప్రారంభిస్తామని వెల్లడించారు.ఈ సమావేశంలో పర్యాటక శాఖ అధికారి అలీ అస్గర్, బీచ్ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను సర్కారు బడుల్లో చేర్పించాలి ఎంఇఓ



**దొర్నిపాడు ప్రజాజ్యోతి న్యూస్ మార్చి 22 (టి అఖిల్ రిపోర్టర్)** దొర్నిపాడు జడ్పీ స్కూల్ విద్యార్థులు ఎంఇఓ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ర్యాలీ తో కోలాటంతో ప్రభుత్వ బడుల్లో ఉన్న సదుపాయాలను ప్రజలకు చూపించడం జరిగింది. సర్కారు బడుల్లో భోజన మెనూ. క్రీడా విధానం. డిజిటల్ పద్ధతిలో విద్యాబోధన. మంచి యూనిఫామ్. వివరణ తో బోధించే ఉపాధ్యాయులు. ఇలా అన్ని వసతులతో నిండిన సర్కారు బడుల్లో. తల్లి తండ్రులు పిల్లలను చేర్పించి మంచి విద్యా బుద్దులు పొదందాలని తల్లి తండ్రులకు ఎంఇఓ మనోహర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు

## మహిళల భద్రత - మనందరి బాధ్యత

**ఎటపాకలో ఘనంగా ర్యాలీ మరియు మానవహారం**

**పోలీసు అధికారుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం**




**ఎటపాక, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):** మహిళల రక్షణే ధ్యేయంగా, సమాజంలో వారి పట్ల గౌరవాన్ని పెంపొందించే దిశగా ఎటపాక మండల కేంద్రంలో భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలవరం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు, చింతూరు సబ్ డివిజన్ అడిషనల్ ఎస్పీ బి. హేమంత్ కుమార్ పర్యవేక్షణలో బుధవారం ఎటపాకలో "మహిళల భద్రత – మన బాధ్యత" అనే నినాదంతో భారీ ర్యాలీ మరియు మానవహారం చేపట్టారు.హింసకు ముగింపు మన ఇంటి నుండే..ఈ సందర్భంగా ఎటపాక సీఐ ఎం. కన్నపరాజు, ఎస్సై జి. అప్పలరాజు మాట్లాడుతూ, సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న అకృత్యాలను అరికట్టడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గృహహింసకు వ్యతిరేకంగా పోరాడండి: మహిళలు వేధింపులను మౌనంగా భరించకుండా ధైర్యంగా ఎదుర్కోవాలని సూచించారు.

**ఈవ్ టీజింగ్ రహిత సమాజం:** వీధుల్లో మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**గౌరవం – అందం:** మహిళలను గౌరవించడం అనేది సమాజానికి ఒక అందమని, ఆ సంస్కృతి ప్రతి ఇంటి నుండే మొదలవ్వాలని వారు ఆకాంక్షించారు. వైటిసి విద్యార్థుల ఉత్సాహం ఈ కార్యక్రమంలో ఎటపాక వైటిసి విద్యార్థినీ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ప్లకార్డులతో నిరసన తెలిపారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి, అనంతరం ముఖ్య కూడలిలో మానవహారంగా ఏర్పడి మహిళా రక్షణపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన గుండ్లపల్లి శాంతి రాణి



**గుంతకల్లు ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** వైస్సార్సీపీ కాంగ్రెస్ పార్టీ అధినేత అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వర్యులు సీఎం జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసినా గుంతకల్లు పట్టణానికి చెందిన అఖిల భారత బహుజనుల సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గుండ్లపల్లి శాంతిరాణి.ఈ సందర్భంగా శాంతి రాణి మాట్లాడుతూ మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని కలిసిన సందర్భంగా ఆయనతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు మరియు బహుజనులు ఎదుర్కొంటు న్న అనేక సమస్యల గురించి చర్చించడం జరిగిందని, నేను చెప్పిన ప్రతి సమస్యను పూర్తి గా, విన్న జగన్మోహన్ రెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి తప్పకుండా నేను అసెంబ్లీ లో వీటి పై పోరాటం చేస్తాను అని మాకు హామీ ఇవ్వడం జరిగింది. మరియు దళితుల మరియు బహుజ నులు పై దాడులు అక్రమ కేసులు కక్షపూరిత్ పరిపాలన పైన ఈ కూటమి ప్రభుత్వం చేస్తున అరాచకాల పైన జగన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గత కాలంలో వైఎస్సార్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినపుడు అభివృద్ధి సంక్షేమం ఈ రెండిటికి పేద పీఠం వేసి పరిపాలన సాగించిన జగన్ మోహన్ రెడ్డి పరిపాలన మలి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నానని తెలియజేశారు.

## ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభం

**బర్త్‌డే సందర్భంగా సేవా కార్యక్రమం -- ప్రజలకు చల్లని నీటి సదుపాయం**



**బాపట్ల ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద కనమల నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ఘనంగా ప్రారంభించారు. ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం ప్రజల్లో మంచి స్పందన పొందింది. ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రయాణికులు, స్థానికులకు చల్లని తాగునీరు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ప్రజలకు ఉపశమనంగా మారింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఈ కార్యక్రమంలో బాపట్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, సేవా కార్యక్రమాలను అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేసిన టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్...!!



**జి.కొండూరు :( ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు టీడీపీ గ్రామా పార్టీ అధ్యక్షులు పజ్జురు విజయ్, తదితర నాయకులు కలిసి, మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఆదేశాలు ప్రకారం జి.కొండూరు గ్రామానికి చెందిన రచ్చమల్ల సామ్రాజ్యం కు 47 వేల 194 రూపాయలు అలాగే దాసర సుధారాణికి 88,310 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రూపంలో బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్ మాట్లాడుతూ....పేదలను ఆపదలో నేనున్నానని ఆదుకోవడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి మంచి మనసుకు నిదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ అధ్యక్షులు మన రాష్ట ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలి అని నందలూరు శ్రీ సౌమ్యనాథ ఆలయంలో పూజలు



**నందలూరు ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి**జనసేన పార్టీ అధ్యక్షులు మన రాష్ట ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి అనారోగ్య కారణాలతో ఆయనకు శస్త్రచికిత్స జరిగింది.ఆయన త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితం జీవించాలని.ప్రజల అర్థిక ఎదుగుదలకు ఇంకా ఎంతో బలమైన పునాది వెయ్యలని,ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి లో పవన్ కళ్యాణ్ గారి పాత్ర చాల బలంగా చరిత్ర పుటలో వుండే విధంగా నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆశీస్సులు వుండలని రాజంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ అతికారి దినేష్ గారి అదేశాల మేర నందలూరు మండల జనసేన నాయకులు కొట్టే శ్రీహరి గారి ఆధ్వర్యంలో రాయలసీమలో పవిత్రమైన పుణ్యక్షేత్రం నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి ఆలయలో మన రాష్ట ఉపముఖ్యమంత్రి శ్రీ ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారి పేరు మీద అర్చనలు,పూజలు చేపిచడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గోన్న జనసేన నాయకులు పర్నా రామయ్య, అనిమల రామచంద్రయ్య,తోట సుబ్బయ్య,అక్కిశెట్టి రెడ్డేయ్య(రాధి),హోటల్ శివ,అనిమల రాము,గాదెరాజు మల్లికార్జున రాజు,రాకేష్,భాస్కర్,హరి బాబు,డాల,యెద్దల నరసిహా,రత్నం జనసైనికులు పాల్గోన్ని శ్రీ పవన్ కళ్యాణ్ గారికి సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని వేడుకున్నారు.

## గోళ్ళగట్ట మోడల్ స్కూల్‌లో అంగరంగ వైభవంగా వార్షికోత్సవం

**అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య: హెచ్ఎం లక్ష్మీ**



**ఎటపాక, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండల పరిధిలోని గోళ్ళగట్ట మోడల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత సందడిగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థుల కోలాహలం, తల్లిదండ్రుల సందడితో కళకళలాడింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయిని లక్ష్మీ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయికి దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను మోడల్ స్కూల్‌లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకోవాలని కోరారు. ముఖ్యంగా విద్యార్థులపై చదువుల ఒత్తిడి పెంచకూడదని, ఆహ్లాదకరమైన వాతావరణంలోనే విద్యార్థులు చదువులో రాణిస్తారని ఆమె స్పష్టం చేశారు. వార్షికోత్సవంలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు తమ నృత్యాలతో సభికులను మంత్రముగ్ధులను చేశారు. మారుమూల గ్రామంలోని పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను చూసి స్థానికులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ బడుల్లో చదివే పిల్లల్లో ఇంతటి సృజనాత్మకత ఉండటం గర్వకారణమని కొనియాడారు.ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు కవిత, రజిని, పాఠశాల సిబ్బందితో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించిన ఉపాధ్యాయ బృందాన్ని అందరూ అభినందించారు.

## నేటి నుంచి నూతన కోర్టు భవనంలో విధులు ప్రారంభం:-

**పాతపట్నం జూనియర్ సివిల్ జడ్జి ఎం.రోషిని**



**ప్రజా జ్యోతి రిపోర్టర్ :- యం.నరేష్.** పాతపట్నంలో నూతన కోర్టు భవనంలో కోర్టు విధులు యధాతథంగా గురువారం నుంచి ప్రారంభమవుతాయని ఎం.రోషిని సివిల్ జడ్జ్ జూనియర్ డివిజన్ పాతపట్నం వారు రేపటి నుంచి కోర్టు విధులు వై టి సి బిల్డింగ్ వద్ద గల కరెంట్ ఆఫీస్ దగ్గర విధులను నిర్వహించనున్నట్లు తెలియజేశారు. కావున మండల ప్రజలు, కక్షిదారులు, న్యాయవాదులు గమనించి వినియోగించు కోవాలని జడ్జి ఎం రోషిని తెలిపారు

## ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు దుర్మరణం

**మరొక యువకుడికి గాయాలు**



**తాళ్లపూడి, ఏప్రియల్ 22, ప్రజాజ్యోతి న్యూస్** ఆర్టీసీ బస్ ఢీకొని యువకుడు దుర్మరణం మరొకయువకుడికి గాయాలు తాళ్లపూడి మండలం వేగేశ్వరపురం వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనంపై వస్తున్న వారిని ఢీకొన్న ఆర్టీసీ బస్సు వేగేశ్వరపురం గ్రామానికి చెందిన రామిశెట్టి పోసిబాబు వయసు 30 ప్రమాదంలో మృతి చెందగా ఇదే గ్రామానికి చెందిన మరొక యువకుడు కొంజర్ల సత్తిబాబు వయసు 20 గాయపడటం జరిగింది. ఈ ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాళ్లపూడి ఎస్సై టి రామకృష్ణ తెలిపారు

## కర్మల వారి పల్లె క్రాస్ రోడ్డులో వాహన తనిఖీలు

**ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి**



**ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం కర్మల వారిపల్లి క్రాస్ రోడ్ లో ఎస్ ఐ శ్యామ్ సుందర్ రెడ్డి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భం గా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాలను ఆపి పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, వాహన రిజిస్ట్రేషన్ పత్రాలను పరిశీలించారు.అదేవిధంగా అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు జరిమానాలు విధించినట్లు పోలీసులు తెలిపారు. ప్రజలు వాహనాలకు సంబంధించిన పూర్తి పత్రాలు వెంట ఉంచుకొని ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు.

## గ్రామ దేవతల దేవర ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీవి



**నందవరం, ఏప్రిల్ 22 (ప్రజాజ్యోతి ):**మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో గ్రామ దేవతల దేవర కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీ మారెమ్మ గుడి, బస్టాండ్ సమీపంలోని పెద్దమ్మ గుడి, బీసీ కాలనీ చిన్నమ్మ అవ్వ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలోని టీడీపీ నాయకులు మరియు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, దేవర శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా శ్రీనివాస రెడ్డి నివాసంలో భోజనం చేశారు. అలాగే టీడీపీ కార్యకర్తలు శేషాద్రి తిమ్మప్ప, జూనియర్ డాక్టర్ ఈరన్న, మీసాల మల్లేష్, గ్రామ అధ్యక్షుడు డాక్టర్ ఈరన్న, యూనిట్ కన్వీనర్ కిషోర్, బూత్ కన్వీనర్లు మంగలి ఉరుకుందు, శాంతిరాజు, బోటు వీరేష్ వారి ఇళ్లకు వెళ్లి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఖాసిం వలి, పీఏసీ చైర్మన్ గోపాల్, మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ మల్లయ్య, మండల కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాబ్ మేళా ద్వారా యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు: బిఎస్ కృష్ణారెడ్డి




**గుంతకల్లు ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్ మేళా ద్వారా యువతకు మంచి ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ డాక్టర్ బిఎస్ కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ఎస్ కే పి డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్, జాబ్ మేళా ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమానికి ఎస్కేపి డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ అధ్యక్షతన దాదాపు పది కంపెనీల హెచ్.ర్ హాజరయ్యా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ డా.బి ఎస్ కృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ బిఎస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు జాబ్ మేళా, ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చేపడుతున్న డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ విద్యార్థులు ఉపయోగించుకోవాలని, వీరికి సర్టిఫికెట్లు అందినట్లయితే ఉద్యోగ అవకాశాలు ఉంటా యని, వివిధ రంగాల్లో విద్యా ర్థినీ, విద్యార్థులు రాణించగల గాలని, పదో తరగతి నుంచి డిగ్రీ వరకు మంచి శాలరీ తో ఉద్యోగాలు ఇవ్వడానికి హెచ్ ఆర్ లు మీ దగ్గరకు వచ్చార ని, విద్యార్థులు కచ్చితంగా సద్విని చేసుకోవాల్సిందిగా కోరుతున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య విద్యార్థులు దేశించి మాట్లాడారు. ఈ జాబ్ మేళాకు 13 కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ జాబ్ మేళాకు సుమారు 180 మంది ఇంటర్వ్యూకు హాజరు కాగా 98 మంది ఇవి వివిధ కంపెనీలకు ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ జాబ్ మేళా కార్యక్రమానికి వివిధ ప్రాంతా ల నుంచి విద్యార్థులు హాజరై వారి స్కిల్ నిరూపించు కొని ఉద్యోగ అవకాశాలు పొందారు.

## సి కె దినట్నీ ఇందిరా నగర్ నందు “పోలీస్ కళా- జాగృతి బృందం” నాటక ప్రదర్శన

**“సి.కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి**





**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి శ్రీరామ్ ఏప్రిల్ 22** జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు బుధవారం ఇందిరా నగర్ లో “పోలీస్ కళా-జాగృతి బృందం” ఇన్‌చార్జ్ జి.నరసరామ్ మరియు టీమ్ చే ‘ఓయువతా... మేలుకో” నాటక ప్రదర్శన ద్వారా కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సి.కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి మాట్లాడుతూ నేటిసమాజంలో యువత “డ్రగ్స్”కు దూరంగా ఉండి వారి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. మీతల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నెరవేర్చాలని హితవు పలికారు. మత్తుపదార్థాల వాడకంవల్ల వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు.మత్తుపదార్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షలు గురించి తెలియజేశారు.మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాలన్నారు.అలాగే ఈగల్ టీం అయూబ్ ఖాన్ మాట్లాడుతూ “యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు- జీవితం ముద్దు, మత్తుపదార్థాలకు దూరంగా ఉందాం- భవిష్యత్తును కాపాడుకుందాం” అని నినాదాలు చేయించారు.“పోలీసు కళా-జాగృతి బృందం” ప్రదర్శన స్థానికులను విశేషంగా అలరించింది. ఈ కార్యక్రమంలో ఫ్యాక్షన్ జోన్ యస్ఐ సుబ్రహ్మణ్యం, బృందసభ్యులు, స్థానికులు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయం, కడప.

## కార్మిక రాజ్య స్థాపకుడు లెనిన్‌కు ఘనంగా జయంతి నివాళులు

**కార్మిక వర్గానికి దిశానిర్దేశం చేసిన మహానేతకు నివాళులు**



**బాపట్ల ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**ప్రపంచ విప్లవ వీరుడు, శాస్త్రీయ సోషలిజం స్థాపకుడు కామ్రేడ్ వ్లాదిమిర్ ఇల్లిచ్ లెనిన్ 156 వ జయంతి వేడుకలు బాపట్ల స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శరత్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు లెనిన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రష్యాలో అక్టోబర్ విప్లవం ద్వారా ప్రపంచంలోనే మొట్టమొదటి కార్మిక రాజ్యాన్ని స్థాపించిన ఘనత లెనిన్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలు నేటికీ ప్రపంచ కార్మిక వర్గానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ప్రస్తుత పరిస్థితుల్లో కార్పొరేట్ శక్తుల దోపిడీ పెరుగుతున్న తరుణంలో, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా లెనిన్ చూపిన పోరాట మార్గం అత్యంత అవసరమని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక హక్కులు అందరికీ సమానంగా అందాలనే లెనిన్ ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు రవికిరణ్, లక్ష్మణ్, సలీం, మనోజ్, కిరణ్, చిన్ని, మణిరత్నం, రవి తదితరులు పాల్గొన్నారు.

## వివిధ గ్రామాలకు బూత్ అబ్జర్వర్ గా రాష్ట్ర నాగవంశం వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు





**విజయవాడ, ప్రజాజ్యోతి న్యూస్:** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం మైలవరం నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు బూత్ అబ్జర్వర్ గా ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మెన్ ఎరుబోతు రమణారావు నియమితులయ్యారు. ఈ మేరకు రంగాపురం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి సమావేశం నిర్వహించారు. గ్రామంలోని సమస్యలను ప్రజల నుండి స్వయంగా తెలుసుకుని వాటిపై కూలంకుషంగా చర్చించారు. ముఖ్యంగా ఆయా బూత్ లలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు అవుతున్న విషయాన్ని ప్రస్తావిస్తూ ,దానిని పెంచేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్ స్థాయిలో కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ,ప్రజలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచే దిశగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి , అశోక్ రెడ్డి బూత్ ,క్లస్టర్ ఇంచార్జి పాల్గొన్నారు.

## ఎ.ఎఫ్. కె. కె సంఘాన్ని సందర్శించిన ఎన్.ఆర్. ఎల్. ఎం జాతీయ మిషన్ మేనేజర్ జవార్ దాన్

**- చేనేత ,ఖాదీ కార్మికులతో ముఖాముఖి**

**- సమన్వయంతో నేతన్న ప్రయోజనాల కోసం పనిచేయాలి**





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**ఖాదీ ,చేనేత రంగాలలో వడుకు,నేత కార్మికుల ప్రయోజనం కోసం క్లస్టర్ ఏర్పాటు చేయడం తప్పనిసరి అని ఎన్.ఆర్.ఎల్.ఎం జాతీయ మిషన్ ( న్యూఢిల్లీ ) మేనేజర్ జవార్ దాన్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఖాదీ , చేనేత కార్మికుల స్థితిగతులు ప్రయోజనాల కోసం తీసుకోవాల్సిన చర్యలపై సెర్ప్ అధికారులతో కలిసి పొందూరు మండల కేంద్రంలో ఏ .ఎఫ్. కె.కె సంఘం అధ్యక్ష కార్యదర్శులు గుంటుకు కామేశ్వర ప్రసాద్, దండా వెంకట రమణ ,నేత కార్మికులు ,మాస్టర్ వీవర్ ,ప్రవేట్ ఖాదీ సంస్థ అధినేతల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పొందూరు మండల పరిధిలో నేత ,వడుకు కార్మికుల ప్రయోజనాలే అంతిమ లక్ష్యమని,దీనికోసం ప్రాజెక్టును రూపొందిస్తున్నామన్నారు. ఈయనతో పాటు సెర్ప్ లివిలీ హుడ్ డైరెక్టర్ పద్మావతి,సెర్ప్ అడిషనల్ డైరెక్టర్ మహిత ,సెర్ప్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ రాజశ్రీ ,డి.ఆర్.డి. ఏ పిడి కిరణ్ కుమార్ ,వెలుగు ఏపియం లు గురుగుబెల్లి శ్యామల రావు,ఆర్ రామమూర్తి పాల్గొన్నారు.

# గొల్లప్రోలు లో పవన్ కళ్యాణ్ ఆశయాలు మేరకు వేసవికాలం సందర్భంగా జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించిన చలివేంద్రం

**చలివేంద్రం ప్రారంభించిన కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి, ఓదూరి కిషోర్.**

**అనంతరం మజ్జిగలు పంపిణీ చేసిన జనసేన నాయకులు, కార్యకర్తలు.**







**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి) ప్రతినిధి. బోర శివారెడ్డి.** గొల్లప్రోలు లో జనసేన పార్టీ ఇంచార్జ్ మామిడాల సూరిబాబు ఆధ్వర్యంలో జనసేన నాయకులు డిసిసి బ్యాంక్ చైర్మన్ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి (బాబు) , ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు ఓదూరి కిషోర్ చేతుల మీదగా బుధవారం (గొల్లప్రోలు టౌన్ జనసేన పార్టీ ఇంచార్జి ఆఫీస్ ) బస్టాండ్ దగ్గర కొణిదెల పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆయన ఆశయాల మేరకు చలివేంద్రం ప్రారంభించారు. గొల్లప్రోలు పట్టణ కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు ఓదిరి కిషోర్ చేతుల మీదగా చలివేంద్రాన్ని ప్రారంభించారు అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ మండుటెండల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎండల తీవ్రత చూస్తుంటే పనులు చేసుకునే సామాన్యులు, వృద్ధులు, దారి పోదువున వెళ్లే ప్రయాణికులు కు ఇబ్బంది కలగకుండా పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆయన ఆశయాలు మేరకు ఏర్పాటు చేశామని జనసేన నాయకులు తెలిపారు. ఈ వేసవికాలం ముగిసే వరకు ప్రతిరోజు చలివేంద్రాన్ని నిర్వహిస్తామన్నారు, ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే జనసేన లక్ష్యం అని రాజకీయాలు అంటే కేవలం ఓట్లు, సీట్లు కాదని ప్రజలకు సేవ చేయడమే అని ఈ చలి వేంద్రాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని నాయకులు తెలియజేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చిన జనసేన పార్టీ ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటుందని తెలియజేశారు. యువత పవన్ కళ్యాణ్ ఆదర్శంగా తీసుకొని ఆయన చేసే సేవ మార్గంలో నడవాలని పిఠాపురం నియోజవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తొందర్లో పిఠాపురం నియోజవర్గం రుపురేఖలు మారబోతున్నాయంటూ జనసేన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గొల్లప్రోలు జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు మామిడాల సూరిబాబు గొల్లప్రోలు మండలం జనసేన అధ్యక్షులు జ్యోతుల శ్రీనివాస్ బలిరెడ్డి గంగ బాబు బసా చిట్టిబాబు, మొగలి వీరబాబు గొల్లపల్లి చిన్న బాబి,వినుకొండ అమ్మాజీ, మేడిశెట్టి నాగమణి, రాయవరం శ్రీను తలారి శ్రీనివాస్, మొగలి రాజా, పేకెటీ సుబ్రహ్మణ్యం(సుబ్బు), దండు వీరబాబు, తలారి కామరాజు, కర్రెడ్ల సత్తిబాబు, గండే కిరణ్, అరపి శ్రీను,అకిరెడ్డి శ్రీనివాసు,పంది శ్రీను,బుడంకాయల దొరబాబు, గారిపాటి కనక,గొల్లప్రోలు పట్టణ జనసైనికులు వీర మహిళలు జనసేన పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు....

# కంబదూరులో బడి పిలుస్తుంది

## ప్రైవేట్ పాఠశాల వద్దు - ప్రభుత్వ పాఠశాల ముద్దు మండల విద్యాధికారులు





**కంబదూరు ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడి పిలుస్తుంది అనే కార్యక్రమంలో భాగంగా కంబదూరు మండల కేంద్రంలో బుధవారం మండల విద్యాధికారులు ఉమాపతి, మదన్మోహన్, ల ఆధ్వర్యంలో 20 మంది బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించడం జరిగింది. ప్రైవేట్ పాఠశాల వద్దు - ప్రభుత్వ పాఠశాల ముద్దు"అనే నినాదంతో విద్యాశాఖ అధికారులు ఈ ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న వసతులు, నాణ్యమైన విద్యపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరిగింది. మరియు బడి బయట ఉన్న పిల్లలను తిరిగి పాఠశాలలో చేర్పించడం పై మండల విద్యాధికారులు ఉమాపతి, మదన్మోహన్, ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక విషయాలను ప్రస్తావించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, మరియు పౌష్టిక ఆహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ప్రభుత్వం అందిస్తుంది. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన, అనుభవ జ్ఞానులైన ఉపాధ్యాయులు బోధిస్తున్నారని వారు పేర్కొన్నారు. తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపి ఆర్థికంగా ఇబ్బంది పడకుండా, ప్రభుత్వ బడుల్లో చేర్పించి మెరుగైన భవిష్యత్తును అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సిద్దేశ్వర, ఉపాధ్యాయుల బృందం, సి ఆర్ పి రవి, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# హౌస్ విసిటింగ్ అనే పేరుతో భాష్యం విద్యాసంస్థలు అక్రమ అడ్మిషన్లుకు పాల్పడుతున్నారు

**ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను అక్రమ అడ్మిషన్లు ను ఆపడంలో పూర్తిగా విఫలమైన గుంతకల్ మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ**

**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో అక్రమ అడ్మిషన్లు అడ్డుకోవడం జరిగింది**




**గుంతకల్లు ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని రైల్వే ఏరియా నందు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థకు సంబంధించినటువంటి భాష్యం స్కూల్ యాజమాన్యం మరియు టీచర్స్ .. శాంతినగర్ , విద్యానగర్, పోటర్ లైన్, మస్తాన్ పేట కాలనీల్లో నందు కాన్వసింగ్ చేయడం జరుగుతుందని విషయం తెలుసుకున్న వెంటనే పి.డిఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ పి.డిఎస్.యు నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.భరత్ వెంటనే అక్కడికి వెళ్లి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మీరు అక్రమంగా అడ్మిషన్లు సేకరిస్తున్నరూ అని టీచర్స్ దగ్గరకి వెళ్లి అడిగితే మా యొక్క మేనేజ్మెంట్ భాష్యం విద్యాసంస్థలు మమ్మల్ని హౌస్ విజిటింగ్ అనే పేరుతో అడ్మిషన్లుకు తిరగమని చెప్పడం జరిగింది. అందుకే మేము టీచర్స్ అందరు కూడా తిరగడం జరుగుతుంది అని బహిరంగంగా చెప్పడం జరిగింది. భాష్యం విద్యా సంస్థలు శాంతి నగర్లో హౌస్ విజిటింగ్ అనే పేరుతో అడ్మిషన్లు సేకరిస్తు న్నారని గుంతకల్లు మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ మస్తాన్ రావు కి ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే. సార్ మీరు శాంతినగర్ ఘటన స్థలం లోకి రాండి ఇక్కడ దాదాపుగా 40 మంది టీచర్స్ అందరూ కూడా ప్రతి ఒక్క వీధిని గడప ని తిరుగుతూ అడ్మిషన్లు కోసం తాపత్రయం పడుతు న్నారు. అన్ని మండల విద్యా శాఖ అధికారికి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా తిరుగుతున్నారని సమాచా రం ఇస్తే ఎంఈఓ మస్తాన్ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ నాకి ఇంకా వేరే పని ఏమీ ఉండదా? కేవలం ఈ స్కూలపైనే నేను నిగాబె ట్టాలా.. ఏ చర్యలో తీసుకో వాలో ఏ చర్యలు తీసుకోకూ డదు నాకు అంతా తెలుసు నువ్వేమీ నాకు చెప్పనవసరం లేదు. ఈ మధ్యకాలంలో ఎక్కు వగా ఈ ప్రైవేటు విద్యాసం స్థల పైన నాకు ఫిర్యాదు చేయడం కొంచెం మానుకో. లేకపోతే నేనే నీ పైన వేరే కోణంలో ఫిర్యాదు చేస్తాను కంప్లైంట్ అని బెదిరింపులకు పాల్పడుతున్న గుంతకల్లు విద్యాశాఖ అధికారి.. కనీసం ఇంతవరకు మేము ఇచ్చిన ఫిర్యాదుల పైన మీరు ఏమాత్రం యాక్షన్ తీసుకు న్నారు అని అడిగితే. నేను నీకు చెప్పాల్సిన అంత అవసరం లేదు. నాకు ఇష్టమై తే యాక్షన్ తీసుకుంటాను లేకపోతే లేదు అని చాలా నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తు న్నారు. మరి ప్రభుత్వ ఉద్యో గం పొంది ప్రభుత్వ పాఠశాల లను అభివృద్ధి చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ. కార్పొరేట్ విద్యా సంస్థలకు ఊడిగం చేస్తున్నటువంటి ఎంఈఓ ని వెంటనే పై అధికారులు సస్పెండ్ చేయా లని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి.డి.ఎస్. యు గా మేము డిమాండ్ చేస్తున్నామన్నారు.

## పైడిగూడెంలో పోషణ పక్వాడ నిర్వహణ

--3 సంవత్సరాల లోపు పిల్లల మెదడు వికాసంపై ప్రత్యేక చర్చ.
--గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించిన సిబ్బంది.
--తల్లిదండ్రులకు పోషణ, పిల్లల అభివృద్ధిపై అవగాహన.
--ప్రాజెక్ట్ ఆఫీసర్ వి. మల్లిక.



**కూనవరం ప్రజాజ్యోతి ఏప్రిల్ 22 :**పోలవరం జిల్లా కూనవరం మండలం పైడిగూడెం గ్రామంలో ఎనిమిదవ పోషణ పక్వాడ--2026 కార్యక్రమం బుధవారం (22-04-2026) నిర్వహించారు. ఈ కార్యక్రమం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ వి. మల్లిక ఆధ్వర్యంలో ఏప్రిల్ 9 నుంచి 23 వరకు మండలంలోని పీహెచ్సీ, అంగన్వాడి, గ్రామ మరియు సెక్టార్ స్థాయిలలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా సెక్టార్ సూపర్వైజర్ ఎ. నయోమి రాణి పాల్గొని తల్లిదండ్రులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా తల్లి-శిశు పోషణ, మూడు సంవత్సరాల లోపు పిల్లల మెదడు అభివృద్ధి, 3--6 సంవత్సరాల పిల్లలకు ఆట ఆధారిత విద్య, అంగన్వాడి కేంద్రాల అభివృద్ధికి తల్లిదండ్రులు మరియు సమాజం పాత్ర వంటి విషయాలను వివరించారు. అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, కిశోర బాలికలు, అంగన్వాడి కార్యకర్తలు భాను, దుర్గాబాయి, దేవి, సుజాత, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా శ్రీ శయన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గా గొండు వేణు

- బురిడి కంచరాం గ్రామంలో ఘన సత్కారం



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండల కేంద్రంలో శ్రీ శయన వీధిలో నివాసం ఉంటున్న గొండు వేణు ఇటీవల శ్రీకాకుళం జిల్లా శ్రీ శయన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండలం బురిడి కంచరాం గ్రామంలో శ్రీ శయన సంక్షేమ సంఘం సభ్యులు ఆయనకు ఘనంగా సత్కరించారు. పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శ్రీ శయన మహిళా అధ్యక్షురాలు ,జిల్లా ఉపాధ్యక్షులు చిన్నారావు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా బసవేశ్వర స్వామి రథోత్సవం



**గుంతకల్లు ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సొంత గ్రామమైన కర్నూలు జిల్లా చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామం నందు బుధవారం శ్రీ శ్రీ బసవేశ్వర స్వామి వారి రథోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనం గా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు వారి సోదరులు గుమ్మనూరు నారాయణ స్వామి మరియు గుమ్మనూరు శ్రీనివాసులు మరియు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుత్తి మరియు పామిడి టిడిపి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ రదాన్ని లాగి లాంచనంగా రథోత్సవాన్ని ప్రారంభించడం జరిగింది,గ్రామ ప్రజల మధ్య మరియు గుంతకల్లు నియోజకవర్గం కూటమి నాయకులు కార్యకర్తలు మధ్యన కోలాహలంగా సాగిన యి రథోత్సవం కన్నుల పండు గను తలపించింది. బసవేశ్వర దేవాలయం వరకు రదాన్ని లాగి అనంతరం గుమ్మనూరు జయరాం మరియు వారి కుటుంబ సభ్యులు స్వామివా రికి ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి గుంతకల్ నియోజకవర్గం ప్రజలు మరియు గుమ్మనూరు గ్రామ ప్రజలు అందరూ సుఖశాంతు లతో వర్ధిల్లాలని ఈ సందర్భం గా స్వామివారిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుంతకల్లు నియోజకవర్గం మూడు మండలాల కూటమి నాయకులు కార్యకర్తలు మరియు గుమ్మనూరు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేవర కార్యక్రమంలో పాల్గొన్న వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి



**గుంతకల్లు ఏప్రిల్ 22 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజకవర్గం లోని గుత్తి మండలం పెద్దొడ్డి గ్రామంలో నిర్వహించిన ఊరి దేవర కార్యక్రమానికి పెద్దొడ్డి గ్రామస్థుల ఆహ్వానం మేరకు ఊరు దేవరకు వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వై. నైరుతి రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా నీటి ఎద్దడిని తట్టుకునే పంటలు వేయడం వల్ల చాలా ఉపయోగాలు

ఎంఏఓ నాగమణి



**రామాపురం ఏప్రిల్ 22 ప్రజా జ్యోతి** రామాపురం మండలం నల్లగుట్ట పల్లి గ్రామపంచాయతీ నందు సూరం శ్రీదేవి గారి పొలంలో ఘనజీవామృతం తయారీ విధానం గురించి నేర్పించడం జరిగింది అదేవిధంగా ద్రవజీవామృతం చేసి చూపించడం జరిగింది మరియు వెజిటేబుల్ మోడల్ లో మోడల్ గురించి పంటల విధానాల గురించి ఖర్చుల విషయాలు ఆదాయ విషయాల గురించి తెలియజేస్తూ ముఖ్యంగా భూమి ఆరోగ్యం కాపాడుతూ ఎక్కువ పంటలు వేసుకోవడం వల్ల ఒక పంట పోయిన ఇంకొక పంట రావడం జరుగుతుంది కాబట్టి రైతులకు కూడా నష్టపోరని ఇలాంటి మోడల్ చేసుకోవాలని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమణి గారు తెలియజేశారు. ఫీల్డ్ లో అందరి సభ్యులకు ఘనజీవామృతం ద్రవ జీవామృతం మోడల్స్ వాటి ఉపయోగాలు గురించి 365 రోజుల గ్రీన్ కవర్ గురించి మండల మాస్టర్ ట్రైనర్ మధుకర్ తెలియజేయడం జరిగింది హప్నాన్ మోడల్ మరియు డిఆర్పిఎం మోడల్ గురించి మోడల్ మేకర్ సదాశివ రెడ్డి గారు చేసి చూపించడం జరిగింది. ఈ మోడల్స్ వేయడంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ చేయడం జరిగింది. వర్షాభావ పరిస్థితుల్లో ఇలాంటి మోడల్స్ వేయడం వల్ల వచ్చే వర్షపు నీటిని పట్టుకోవచ్చని అలాగే ఎండాకాలంలో నిలదొక్కుకునే పంటలు వేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రభావతమ్మ గారు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వ్యవసాయ శాఖ రైతు సేవ కేంద్ర ఇన్చార్జులు పాల్గొన్నారు.




## నీకెంత.. నాకెంత?.. ఆకట్టుకుంటున్న 'ఎంఆర్‌పీ' టీజర్!

టాలీవుడ్ నటులు నరేశ్ అగస్త్య, వెన్నెల కిశోర్ ప్రధాన పాత్రల్లో శ్రవణ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'ఎంఆర్‌పీ' 'నీకెంత, నాకెంత' అనే ఆసక్తికరమైన ఉపశీర్షికతో ఈ సినిమా రాబోతుండగా తాజాగా టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 'మన కల కోసం మనం పనిచేయకపోతే.. వేరే వాళ్ల కలల కోసం మనం పనిచేయాల్సి ఉంటుంది' అనే డైలాగుతో ప్రారంభమైన ఈ టీజర్ సోషల్ మీడియాలో విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ సినిమా ద్వారా బాలీవుడ్ నటి, బిగ్ బాస్ ఫేమ్ డోనాల్ బిష్ట్ టాలీవుడ్‌లోకి కథానాయికగా అడుగుపెడుతున్నారు. ఈ టీజర్‌ను గమనిస్తే, మధ్యతరగతి యువత కలలు, నేటి సమాజంలో ఆర్థిక సంబంధాల చుట్టూ సాగే ఒక విభిన్నమైన కాన్సెప్ట్ ఓరియెంటెడ్ కథాంశంతో ఈ సినిమా రూపుదిద్దుకున్నట్లు తెలుస్తుంది. గతంలో 'మత్తు వదలరాస గుర్రం పాపి రెడ్డి వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నరేశ్ అగస్త్య మరో ఆసక్తికర పాత్రలో కనిపిస్తుండగా, వెన్నెల కిశోర్ తనదైన శైలిలో వినోదాన్ని పంచేందుకు సిద్ధమయ్యారు. ఎం.ఎస్.ఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై రూపొందుతున్న ఈ చిత్రం కామెడీ మరియు యాక్షన్ ఎలిమెంట్స్‌తో కూడిన పూర్తి స్థాయి ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

## అగధ'లో మహాదేవి

'దేవి', 'శత్రువు', 'ఒక్కడు', 'వర్షం', 'మనసంతా నువ్వే', 'నువ్వొస్తానంటే నేనొద్దంటానా' వంటి కల్ట్ చిత్రాల నిర్మాత, 'డర్టీ హరి', 'మళ్లీ పెళ్లి' చిత్రాల దర్శకుడు ఎం.ఎస్.రాజు మరో సూపర్ ఇంట్రెస్టింగ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఆయన తాజా చిత్రం 'అగధ'. ఇందులో మహాదేవి పాత్ర పరిచయం ఈ మర్మమైన, దైవిక థ్రిల్లర్‌కు కొత్త ఉత్కంఠను జోడించింది. 'అగధ' ఫస్ట్ లుక్‌తో రేగిన ఉత్సుకత ఇప్పుడు తదుపరి వెల్లడికి దారి తీసింది. మునుపటి పోస్టర్‌లో దైవ విగ్రహం ముందు నిలబడి కనిపిం చిన ఆ రహస్య యువతి మరెవరో కాదు, కామాక్షి భాస్కర్ల అని చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఆమె ఈ చిత్రంలో కీలక కథా నాయిక మహాదేవి పాత్రను పోషిస్తున్నారు. ఫస్ట్ లుక్‌కు వస్తున్న స్పందన తో ఉప్పొంగిపోయిన ఎంఎస్ రాజు, ప్రేక్షకులు, శ్రేయోభిలాషులు, దర్శకులు, నటీనటులు అందించిన ప్రోత్సాహకరమైన మాటలకు, ప్రశంసలకు కృతజ్ఞతలు తెలుపుతూ ఒక హృదయ పూర్వక లేఖను విడుదల చేశారు. ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, సోషల్ మీడియా ద్వారా వెల్లువెత్తుతున్న ప్రేమ, తాను చెబు తున్న కథపై తన నమ్మకాన్ని మరింత బలపరిచిందని ఆయన పంచుకున్నారు. ఒక రచయితగా, దర్శకుడిగా ఈ ప్రోత్సాహం తన అత్యుత్తమ ప్రతిభను కనబరచడానికి, 'అగధ'లోని ప్రతి అంశం అంచనాలకు అనుగుణంగా ఉండేలా చూసుకోవడానికి తనను ప్రేరేపిస్తుందని ఆయన అన్నారు.





## థాయ్‌లాండ్‌లో నెల రోజుల పాటు సాగనున్న సుదీర్ఘ షెడ్యూల్


'ఈ నగరానికి ఏమైంది' భారీ విజయం సాధించింది, ముఖ్యంగా యువతలో ప్రత్యేకమైన స్థానం సంపాదించింది. స్నేహం, సరదా కథనంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది. కల్ట్ స్టేటస్ పొందిన ఈ సినిమా రీ-రిలీజ్ సమయంలో కూడా అభిమానుల నుంచి అద్భుతమైన స్పందన అందుకుంది. ఈ సక్సెస్ ని కొనసాగిస్తూ మోస్ట్ ఎవైటెడ్ సీక్వెల్ 'ఈఎన్ఈ రిపీట్' ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటోంది. విశ్వక్ సేన్, అభినవ్ గోమఠం, వెంకటేష్ కాకుమాను మళ్లీ కలిసి నటిస్తూ, మొదటి భాగంలో కనిపించిన కెమిస్ట్రీని తిరిగి తెరపైకి తీసుకురానున్నారు. శ్రీనాథ్ మాగంటి కొత్తగా జాయిన్ అవుతున్నారు. తరుణ్ భాస్కర్ దర్శకత్వం వహిస్తూ తన యూనిక్ క్విర్కీ స్టైల్‌ను కొనసాగిస్తున్నారు. ఎస్ ఒరిజినల్స్, రూట్‌నోడ్ సినిమా బ్యానర్‌పై సృజన్ యరబోలు, సందీప్ నాగిరెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం థాయిలాండ్‌లో జరుగుతోంది, ఈ షెడ్యూల్ నెల పాటు కొనసాగుతుంది. సెట్ నుంచి వచ్చిన ఫోటో అందరినీ ఆకట్టుకుంది. "టీమ్ కన్యారాసి" గ్యాంగ్‌కు చెందిన ఆ నలుగురు అబ్బాయిలు, వింటేజ్ కన్వర్టిబుల్ కారులో హాయిగా కూర్చుని, ఎంతో ఉత్సాహంతో కనిపిస్తున్నారు. ఈ ఫ్రేమ్ రెట్రో వైబ్, మోడరన్ బ్రో ట్రిప్ స్ఫూర్తితో అందంగా కనిపిస్తోంది. మొదటి భాగంలో ఉన్న కేర్‌ఫ్రీ స్పిరిట్, ఫన్‌ను మళ్లీ తెరపైకి తీసుకురానున్నారు. ఒరిజినల్ టీమ్ తిరిగి కలవడంతో నాస్టాల్జియా కూడా యాడ్ అవుతోంది. ఈ సీక్వెల్‌కు స్ట్రాంగ్ టెక్నికల్ టీమ్ కూడా తోడైంది. వివేక్ సాగర్ సంగీతం అందిస్తుండగా, ఏజే ఆరోన్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. రవితేజ గిరిజాల ఎడిటింగ్, సౌమిత్రి ఎన్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.

## 'పెద్ది'లో శృతి హాసన్ స్పెషల్ సాంగ్ గ్లామర్‌తో పాటు డ్యాన్స్‌తోను ఇక విధ్వంసమే..!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'పెద్ది'కి సంబంధించిన తాజా అప్‌డేట్ టాలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాలోని స్పెషల్ సాంగ్ కోసం ప్రముఖ హీరోయిన్ శృతి హాసన్‌ని ఎంపిక చేసినట్లు సమాచారం. ఇప్పటికే పలువురు హీరోయిన్ల పేర్లు వినిపించినా... చివరకు ఈ అవకాశాన్ని శృతి హాసన్ దక్కించుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ స్పెషల్ సాంగ్ షూటింగ్ త్వరలోనే ప్రారంభమై, తక్కువ సమయంలో పూర్తయ్యేలా చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. సినిమాకు హైలైట్‌గా నిలిచే ఈ పాటలో శృతి హాసన్ గ్లామర్, స్టెప్పులు ప్రత్యేక ఆకర్షణగా ఉండబోతున్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇక శృతి హాసన్కు స్పెషల్ సాంగ్స్ కొత్తేమీ కాదు. గతంలోనే రామ్ చరణ్‌తో కలిసి 'ఎవడు' సినిమాలో 'పింపుల్ డింపుల్' పాటలో సందడి చేసిన విషయం తెలిసిందే. అలాగే మహేశ్ బాబు నటించిన 'ఆగడు' సినిమాలో కూడా ఆమె ప్రత్యేక గీతంలో మెరిసి ప్రేక్షకులను అలరించింది. ఇప్పుడు 'పెద్ది'లో మరోసారి స్పెషల్ సాంగ్‌తో రాబోతుండటంతో అభిమానుల్లో ఆసక్తి పెరిగింది. ఇప్పటికే ఈ సినిమా పై భారీ అంచనాలు ఉండగా... శృతి హాసన్ ఎంట్రీతో మరింత హైప్ పెరిగే అవకాశముంది.ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న 'పెద్ది' సినిమా నుంచి త్వరలోనే ఈ స్పెషల్ సాంగ్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఈ పాట ఎలా ఉండబోతుందో... శృతి హాసన్ ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలని ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. 'ఉప్పెన' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రం పెద్ది కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇందులో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఆమె తెలుగులో చేస్తున్న కీలక ప్రాజెక్టుల్లో ఇది ఒకటిగా నిలుస్తోంది. మరో ప్రత్యేకత ఏమిటంటే... ఈ చిత్రానికి సంగీతం ఆస్కార్ అవార్డు గ్రహీత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఆయన స్వరపరిచే పాటలు, ముఖ్యంగా ఈ స్పెషల్ సాంగ్ సినిమాకు హైలైట్‌గా నిలుస్తాయని అభిమానులు ఆశిస్తున్నారు. మొత్తానికి 'పెద్ది'లో శృతి హాసన్ ఎంట్రీతో సినిమాపై హైప్ మరింత పెరిగింది.

## ఆ విషయంలో చాలా బాధపడ్డా



'ప్రేమలు' సినిమాతో యువతను అమితంగా ఆకట్టుకున్న మలయాళ నటి మమితా బైజు ప్రస్తుతం తమిళంలో వరుస సినిమాలు చేస్తున్నారు. విజయ్ హీరోగా తెరకెక్కిన 'జన నాయగన్'లో కీలక పాత్ర పోషించారు. విడుదల వాయిదా పడుతూ వస్తున్న ఈ చిత్రం ఇటీవల ఆన్‌లైన్‌లో లీక్ అయిన సంగతి తెలిసిందే. ఈ విషయం తెలిసి చాలా బాధపడ్డానని మమిత తెలిపారు. ఒక్క సినిమా వెనుక ఎంతోమంది కష్టం దాగుంటుందని, అది ఎప్పుడూ వృథా కాకూడదన్నారు. "జన నాయగన్ లీక్ గురించి నా సోదరుడి ద్వారా తెలిసింది. తొలుత నమ్మలేదు. ఎందుకంటే సోషల్ మీడియాలో వినిపించేవన్నీ వాస్తవాలు కాదు కదా. ఉద్దేశపూర్వకంగా కొందరు ప్రచారం చేస్తున్నారనుకున్నా. కానీ, అది నిజం కావడం దురదృష్టకరం" అని పేర్కొన్నారు. తాను హీరోయిన్‌గా నటించిన 'కర' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'కర' గురించి చెబుతూ.. "ధనుష్ సినిమా కోసం చాలా కష్టపడుతుంటారు. రోజంతా పని చేసినా ఆయన అలసిపోవడం చూడలేదు. పని పట్ల ఎంత నిబద్ధతగా ఉండాలన్నది ఆయన్ను చూసి నేర్చుకున్నా. రొటీన్ పాత్రలకు ఆయనెప్పుడూ దూరంగానే ఉంటారు. ప్రేక్షకులకు కొత్త కథలు, పాత్రలు పరిచయం చేస్తుంటారు. ఆయన సినిమాల్లో 'వీఐపీ' (తెలుగులో రఘువరన్ బీటెక్) బాగా ఇష్టం" అని తెలిపారు. ధనుష్ హీరోగా విఘ్నేశ్ రాజా తెరకెక్కించిన పీరియాడికల్ యాక్షన్ థ్రిల్లర్ 'కర' ఈనెల 30న విడుదల కానుంది. తెలుగులోనూ రిలీజ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. సూర్య కథానాయకుడిగా వెంకీ అట్లూరి తెరకెక్కిస్తున్న 'విశ్వనాథ్ అండ్ సన్స్'లోనూ మమితే హీరోయిన్. ఈ మూవీ స్టోరీ వినగానే ఎంతగానో నచ్చిందని, ఈ ఛాన్స్ మిస్ చేసుకోకూడదనుకుని వెంటనే నటించేందుకు అంగీకరించానని తెలిపారు. మరో తమిళ్ మూవీ, ఓ మలయాళ సినిమాలో ఆమె నటిస్తున్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,